జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్

శనివారం 25 ఏప్రిల్ 2026

సంపుటి: 19 సంచిక: 48

పేజీలు: 12 వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

## ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత

కరీంనగర్,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): ఉత్తర తెలంగా భగ్గుమంటోంది. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. రాష్ట్రంలోనే అత్యధికం గా 44.3 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ పగటి ఉష్ణోగ్రత శుక్రవారం పెద్దపల్లి జిల్లా అకెనపల్లిలో రికార్డయింది.



# సంపాదకీయం

## ప్రజాప్రతినిధులకు జీతాలు ఎందుకు ?

ఉద్యోగుల బకాయిలు ఆరువేల కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందని కేబినేట్ భేటీలో చర్చకు వచ్చింది. గత పదేళ్ల కెసిఆర్ పాలనలో, ఇప్పుడు రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ఇవి అలాగే ఉండిపోయాయి. ఇంకా పెరిగి పోతున్నాయి. అయినా చీమకుట్టినట్లుగా లేదు. ఉచిత పథకాలకు, దుబారా ఖర్చులకు వెనకాడని ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యలే జీతాల్లో 50శాత ఇప్పుడు వీరికి చెల్లిస్తామని, వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగాచెల్లిస్తామని మంత్రులు చెప్పు కొచ్చారు. అసలు మంత్రులు, ఎమ్మెల్యేలకు జీతాలు ఎందుకు? లక్షల్లో వారికి ఎందుకు చెల్లించాలి. ఎందుకు వారికి పెన్షన్లు చెల్లించాలన్నది ఆలోచించాలి. మందు వారి జీతాలను మొత్తంగానే ఆపేయాలి. పెన్షన్లను రద్దు చేయాలి. ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు ఎందుకు? పేరున్న, డబ్బున్న వారు కూడా ఇప్పటికీ పెన్షన్లు పొందుతుననారు. ఎన్నికల సమయంలో ఉచితానుచితాలు మరచి ఎప్పటి కప్పుడు ఆకర్షణీయ పథకాలను గుప్పిస్తున్నారు. అధికారంలో లేన్నప్పుడు ఉచితాల గురించి విమర్శించినవారే, తీరా అధికారంలోకివస్తే అదే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచిత పథకాలను ఏకరువు పెడుతున్నారు. ఎన్నికల్లో విపరీతంగా డబ్బులు పంచి పెడుతున్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడాని కన్నట్లు ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కదు సరికదా, అత్యవసరంగా లాభపడేది పార్టీలు మాత్రమే. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా కొడుతున్నాయి. జీతాలు ఇవ్వాలంటే మళ్ళీ అప్పులకు దేబిరించాల్సి వస్తోంది. ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరికను ఎవరూ పట్టించు కున్నట్లు లేదు. అత్యున్నత ధర్మాసనం వ్యాఖ్యలను కూడా సీరియస్‌గా తీసుకోవడం లేదు. ప్రజల బతుకులు బాగుపడే శాశ్వత ఆలోచన చేయడమే ప్రభుత్వ కర్తవ్యం కావాలి. ప్రస్తుత పరిస్థితులలో ఓటు కొనుక్కోకూడదు. ఓటు అమ్ముకోకూడదు అని చెబితే వినే వారెవరూ లేరు. దీనికితోడు ఉచిత పథకాలు రాష్ట్రాల, దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నా.. అధికారంలో ఉన్నవారు పట్టించుకోవడం లేదు. రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నా, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నా పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఇప్పుడు జీతాలు కూడా అప్పులు చేసి ఇవ్వాల్సి వస్తోంది.అధికారంలో ఉండగా తెలంగాణను అప్పుల్లో ముంచిన బిఆర్ఎస్ ఇప్పుడు విపక్షంలో ఉంటూ..మరిన్ని ఉచితపథకాల గురించి డిమాండ్ చేస్తున్నారు. తులం బంగారం ఇచ్చారా.. రైతుబంధు వేశారా..పెన్షన్లు నాలుగు వేలు ఇచ్చారా అంటూ నిలదీస్తున్నారు. గురుకులాలు అధ్వానంగా మారడానికి కాంగ్రెస్ కారణమన్నారు. నిజానికి గురుకులాలను లేదా హాస్టళ్లను ఒక్క గొడుగు కిందకు తీసుకుని రావాల్సి ఉంది. విద్య, వైద్యాలకు ఖర్చు చేయకుండా ఉచిత పథకాలకు చేస్తున్న ఖర్చులను వెంటనే ఆపకపోతే జీతాలు ఇవ్వలేరని తేలుతుంది. పెన్షనర్ల బకాయిలు చెల్లించడం లేదు. ఆర్టీసీ సమ్మెకు డబ్బులే కారణం. డబ్బులు ఇవ్వలేక, వారికి చెల్లింపులు చేయలేక,మహాలక్ష్మి పథకంతో దివాళా తీయిస్తూ, ఇవాళ ఆర్టీసీ సమ్మెలో ఓ కార్మికుడిని బలి తీసుకున్నారు. శంకర్ గౌడ్ మృతి నిజానికి తీవ్ర విషాదం. తెలంగాణ ఉద్యమంలో కూడా ఇలాగే ఆత్మహత్య ల కు కాంగ్రెస్ కారణమయ్యింది. ముందుగా ఆర్టీసీ సమస్యను తేల్చాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఎపిలో జగన్ కూడా ఇదే తరహాలో బటన్ నొక్కుడు పథకాలతో దివాళా తీయించారు. చంద్రబాబు కూడా చేతిక ఎముక లేదన్నట్లుగా పథకాలను అందిస్తున్నారు. ఈ పథకాలు కొంపముంచుతున్నా ,రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఉచితాల పంపిణీలపై రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలకి ఖజానా ఖాళీ అయిపోతోంది. దానిని నింపడానికి మళ్ళీ అప్పులు. ఈ పద్దతి ఏ ప్రభుత్వానికీ మంచింది కాదు. లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలవుతున్నాయి. జీతాలు కూడా చెల్లించ లేనప్పుడు మళ్లీ జనం నుంచే వసూలు చేయాలి. ఉచితాల పంపిణీ వలన జనంలో పేదరికం తగ్గిపోయిందని చెప్పడం అలవాటు చేసుకున్నారు. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తూ, తీరా అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం పరిపాటిగా మారింది. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించినా పట్టింపు లేదు. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ వంటివన్నీ ఖజానాను దివాళా తీయిస్తున్నాయి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం మంచి పద్ధతి. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్ ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించుకోలేం. విద్య, వైద్యం అందించలేం. ఉచితాల విషయమై రాజ్యాంగపరంగా నిషేధాలు విధించడం అవసరమేమో ఆలోచించాలి. భారతదేశ ఆర్థిక పరిస్థితిని ఆందోళనకర స్థాయికి తీసుకెళ్తాయని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. తెలంగాణ, ఎపిల అభివృద్ధికి ఉచిత పథకాలే అడ్డంకిగా మారాయి. తక్షణం వాటిని నివారించడంతో పాటు. ఈ బాధ్యతను కేంద్రప్రభుత్వమే తీసుకోవాలి. జీతాల చెల్లింపు లాంటి రోజువారీ కార్యక్రమాలను ఆపరాదు. అందుకోసం ముందుగా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపిల జీతభత్యాలను నిలిపివేసే పథకంతో ప్రారంభిస్తే మంచిది.

## ఆపరేషన్ లోటస్‌ను మళ్లీ మొదలు

ఎంపిలను బిజెపిలో చేర్చుకోవడంపై ఆప్ విమర్శలు

న్యూఢిల్లీ,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): కమలం పార్టీ ఆపరేషన్ లోటస్‌ను మళ్లీ మొదలుపెట్టిందని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ మండిపడ్డారు. ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా ఆ పార్టీకి రాజీనామా చేసి, భాజపాలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ విషయంపై దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ స్పందించారు. భాజపా తన చర్యలతో మరోసారి పంజాబీలను గట్టి దెబ్బ కొట్టిందని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. కమలం పార్టీ ఆపరేషన్ లోటస్‌ను మళ్లీ మొదలుపెట్టిందని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ అన్నారు. తమ ఏడుగురు ఎంపీలను ప్రలోభపెట్టడానికి భాజపా ఈడీ, సీబీఐలను వాడుకుందని ఆరోపించారు. ఈ రోజు ఏడుగురు ఆప్ ఎంపీలు భాజపాలో చేరారు. తమను మోసం చేసిన వారిని ప్రజలు ఎప్పటికీ క్షమించరు. రాఘవ్ చడ్డాను పార్టీ ఎమ్మెల్యే, ఎంపీని చేసింది. పంజాబ్ ప్రజలు సందీప్ పాఠక్‌ను ప్రేమతో రాజ్యసభకు పంపారు. రాజేంద్ర గుప్తా, విక్రమ్ సాహ్నీ, అశోక్ మిట్టల్, స్వాతి మాలీవాల్.. వీరందరికీ పార్టీ, పంజాబ్ ప్రజలు దిగువస్థాయి నుంచి ఉన్నత స్థానాలకు చేరుకొనే అవకాశం కల్పించారు. వారి ఆశీస్సుల వల్లే హర్భజన్‌సింగ్‌కు కూడా పార్లమెంటులో అడుగుపెట్టే అవకాశం లభించింది. కానీ, ఈ ఏడుగురూ రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచారు' అని సంజయ్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యసభలో తమ పార్టీ ఉపనేతగా ఉన్న రాఘవ్ చడ్డాపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) వేటు వేసి.. ఆ హోదాలో మరో ఎంపీ అశోక్ మిత్తల్‌ను నియమించిన విషయం తెలిసిందే. ఇప్పుడు చడ్డాతో పాటు అశోక్ మిత్తల్ సైతం భాజపాలో చేరుతున్నట్లు ప్రకటించడంతో ఆప్‌నకు భారీ ఎదురు దెబ్బ తగిలినట్లైంది.

## హుగ్లీ నదిలో ప్రధాని విహారం

మూడవపేజీ తరువాయి..

ఒక ప్రాచీన నాగరికత స్ఫూర్తిని మోసుకెళ్తాయన్నారు. ఈ రోజు ఉదయం హుగ్లీ నది తీరంలో కొంత సమయం గడిపినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో నదిలో పడవ నడిపేవారితో పాటు, ఉదయపు నడకకు వచ్చిన వారితో కాసేపు ముచ్చటించినట్లు తెలిపారు. పడవ నడిపేవారి శ్రామిక శక్తిని ఈసందర్భంగా మోదీ కొనియాడారు. ఎన్నికల్లో గెలిపిస్తే.. పశ్చిమ బెంగాల్ అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హుగ్లీ నది ఒడ్డున తాను వెచ్చించిన సమయం చాలా ప్రత్యేకమైనదని మోదీ మరో పోస్టులో పేర్కొన్నారు. చరిత్రాత్మక విద్యాసాగర సేతు, హౌవ్‌డా వంతెనను దగ్గరగా చూడటం ఆనందంగా ఉందన్నారు.



## తదుపరి డీజీపీగా సీవీ ఆనంద్?

మూడవపేజీ తరువాయి..

ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్ ఉన్నారు. తాజాగా జరిగిన బదిలీల్లో ఆ స్థానంలో శిఖా గోయల్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆనంద్ డిజిపిగా నియాకం ఖరారైనట్లేనని భావిస్తున్నారు.



# ముత్తోజిపేటలో తీవ్ర ఉద్రిక్తత

మూడవపేజీ తరువాయి..

చేశారు. శంకర్‌గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో శంకర్ గౌడ్ మృతదేహాన్ని నర్సంపేట డిపోనకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి యత్నించారు. దీంతో పోలీసులను వారిని అడ్డుకుని అరెస్టు చేశారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్తుండగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సహా బీఆర్ఎస్ నాయకులు, కార్మికులు అడ్డుకుని వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్తత కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట డిపోకు తీసుకెళ్లకుంటే శంకర్ గౌడ్ ఆత్మ శాంతించదని అన్నారు. నర్సంపేట ఆర్టీసీ డిపోకి శంకర్‌గౌడ్ మృతదేహాన్ని తరలించేదాకా కదిలేది లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. శంకర్‌గౌడ్ మృతదేహాన్ని నర్సంపేట డిపోకు తీసుకెళితే అభ్యంతరం ఏంటని పోలీసులను ప్రశ్నించారు. పోలీసులు అనవసరంగా అడ్డుకుని ఎందుకు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. శంకర్ గౌడ్ కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఆర్టీసీ డిపోకు తరలించాలని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులు ఆయనను కడసారిగా చూసి నివాళి అర్పిస్తే నష్టమేంటన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కి వరంగల్ పోలీస్ కమిషనర్ ఫోన్ చేసి మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాలను వివరించారు. అయితే శంకర్‌గౌడ్ కుటుంబ సభ్యులు, ఆర్టీసీ కార్మికుల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోవాలన్న కేంద్ర మంత్రి సూచించారు. 22 ఏళ్లపాటు నర్సంపేట ఆర్టీసీ డిపోలో శంకర్‌గౌడ్ సేవలందించారని, అక్కడికి తీసుకెళితేనే ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని ఆర్టీసీ కార్మికులు, కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య బాధాకరమని కేంద్ర మంత్రి బండి సంజయ్‌అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... 'ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కార్మికుడి ఆత్మహత్య.. ఇది ప్రభుత్వ హత్య' అంటూ వ్యాఖ్యానించారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం బెదిరిస్తోందని ఆరోపించారు. ఇంత పెద్ద సమ్మె జరిగితే.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ సర్కార్ చేసిన తప్పే.. కాంగ్రెస్ చేస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వంలో కూడా ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టో 28వ పేజీలో ఆర్టీసీని విలీనం చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. రెండు పీఆర్‌సీలు చెల్లిస్తామని హామీ ఇచ్చారంటూ కాంగ్రెస్ మేనిఫెస్టోను కేంద్ర మంత్రి చదివి వినిపించారు. ఆర్టీసీ సమస్యలపై బీజేపీ పోరాడితే.. ఓటు కాంగ్రెస్‌కు వేశారని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో కోత విధిస్తే ఎంత వస్తుంది. ఆ డబ్బులు బఠానీలు కొనుక్కోవడానికి కూడా సరిపోవు. ఢిల్లీకి పైసల మూటలు పంపడం ఆపితే కార్మికులకు డబ్బులు ఇవ్వొచ్చు' అంటూ సర్కార్‌కు కేంద్ర మంత్రి హితవుపలికారు. ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు తెలంగాణ నుంచే డబ్బులు వెళ్తున్నాయని ఆరోపించారు. మేనిఫెస్టోను ప్రధాని మోదీని అడిగి తయారు చేశారా అంటూ కాంగ్రెస్‌పై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. శంకర్ గౌడ్ ఆత్మ బలిదానం తీవ్రంగా కలిచివేసిందంటూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మాజీ మంత్రి పోస్ట్ చేశారు. శంకర్ గౌడ్ మృతికి సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత అని అన్నారు. శంకర్ గౌడ్ అమరుడైన రోజును 'అపాయింటెడ్ డే'గా ప్రకటించాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు.

'ఆర్టీసీ కార్మిక సోదరుడు శంకర్ గౌడ్ ఆత్మబలిదానం మా హృదయాలను తీవ్రంగా కలిచివేసింది. సంస్థను కాపాడేందుకు, కార్మికుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన శంకర్ గౌడ్‌కు మా ఘన నివాళులు. హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలి తప్ప, ఇలాంటి ఆత్మబలిదానాలకు ఎవరూ ఒడిగట్టవద్దని హృదయపూర్వకంగా మనవి చేస్తున్నాం. శంకర్ గౌడ్ మృతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే బాధ్యత. ప్రభుత్వ అలసత్వం, నిర్లక్ష్యం వల్ల ఇలాంటి పరిస్థితి వచ్చింది. అధికారంలోకి రాగానే ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేస్తామని, ఇతర అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి మాట తప్పడం వల్లనే ఈ దుస్థితి. మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు కూడా అమలు చేయకుండా ఇంకెన్నాళ్లు కాలం గడుపుతావు రేవంత్ రెడ్డి? ఇలా ఎంతమందిని బలి తీసుకుంటావు? ఆర్టీసీ కార్మికుల న్యాయమైన ఆవేదనను పరిగణలోకి తీసుకొని, ప్రభుత్వం తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభించి, కార్మికుల్లో విశ్వాసం కల్పించాలి. శంకర్ గౌడ్ అమరుడైన రోజును 'అపాయింటెడ్ డే'గా ప్రకటించి, ఆయన త్యాగానికి తగిన గౌరవం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఆర్టీసీ కార్మిక సోదరుల్లారా, మీరు చేస్తున్న పోరాటానికి మేమంతా అండగా ఉన్నాం. అధైర్యానికి లోనుకాకండి. కలిసికట్టుగా, న్యాయబద్ధంగా పోరాడి మన హక్కులను సాధించుకుందాం. ఎలాంటి తొందరపాటు చర్యలకు పాల్పడవద్దని మరోసారి మనవి చేస్తున్నాం. జోహార్ శంకర్ గౌడ్' అంటూ హరీశ్ రావు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా శిఖాగోయల్

మూడవపేజీ తరువాయి..

ఈ మేరకు సీఎస్ రామకృష్ణా రావు ఉత్తర్వులు జారీ చేశారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా శిఖాగోయల్ నియమితులయ్యారు. విజిలెన్స్ డీజీగా డీఎస్ చౌహాన్ బదిలీ అయ్యారు. మల్టిజోన్ 2 ఐజీగా షానవాజ్ ఖాసిం నియిమితులయ్యారు. ఆయన పోలీసు పర్సనల్ ఐజీగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు. ఫ్యూచర్ సిటీ కమిషనర్‌గా తరుణ్ జోషి నియమితులయ్యారు. డ్రగ్స్ కంట్రోల్ డీజీగా అవినాష్ మొహంతిని నియమిస్తూ, ఆయనకు ఏసీబీ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇకపోతే మల్కాజిగిరి పోలీసు కమిషనర్‌గా బి.సుమతి, ఐజీ కార్తికేయకు ఎస్ఐబీ ఐజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు.




## ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వం నిర్లక్ష్యం

మూడవపేజీ తరువాయి..

ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ముగ్గురు ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడడం ఎంతో కలచివేసింది. ముఖ్యంగా ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ఆత్మహత్యాయత్నం చేసిన వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజిపేటకు చెందిన డ్రైవర్ కోల శంకర్ గౌడ్ చికిత్స పొందుతూ మరణించడం అత్యంత బాధాకరం. కాంగ్రెస్ సర్కారు ఆర్టీసీ కార్మికుల డిమాండ్లతోపాటు వారి సమస్యలు పరిష్కరించక పోవడం వల్లే ఈ దారుణ పరిస్థితి ఎదురైంది. శంకర్ గౌడ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆయన



కుటుంబానికి తగిన పరిహారం చెల్లించాలి. ఆర్టీసీ కార్మికులు ముందుగానే నోటీసులు ఇచ్చినా ప్రభుత్వం మాత్రం పట్టించుకోకపోవడం అత్యంత దురదృష్టకరం. బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని రామ్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కూడా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలంటూ కార్మికులు సమ్మెకు దిగినప్పుడు, భారతీయ జనతా పార్టీ కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేసింది. అదే విధంగా, 2017 నుంచి ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ బకాయిలు చెల్లించకపోవడం, రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకపోవడం కూడా ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇలాంటి చర్యలు ఇప్పటికే అమలు చేసిన విషయం తెలిసిందే. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలి. కార్మికుల ఆత్మహత్యలకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి. ఆర్టీసీ కార్మికులకు బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది. వారి హక్కుల కోసం మేము పోరాటం కొనసాగిస్తున్నాం.. కొనసాగిస్తూనే ఉంటాం. ఆర్టీసీ కార్మికుల పక్షాన బీజేపీ ఎల్లప్పుడూ నిలుస్తుంది. తెలంగాణ సమాజం మొత్తం కూడా ఈ పోరాటంలో కార్మికుల పక్షానే నిలుస్తోంది. అయితే, ఈ సందర్భంగా నేను ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నాను.. ఎవరూ కూడా ఆత్మహత్యలకు పాల్పడవద్దు. మీ సమస్యల పరిష్కారం కోసం బీజేపీ పోరాటం కొనసాగుతుందని' ఆ పార్టీ తెలంగాణ చీఫ్ ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు.

## ఆర్టీసీ సమ్యలపై ప్రభుత్వం సానుకూలం

మూడవపేజీ తరువాయి..

పేర్కొన్నారు. ఇలాంటి విషాదకర ఘటనలు పునరావృ తం కాకుండా చూసుకోవాలన్నారు.ఆర్టీసీని మనం బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది. బీఆర్ఎస్ పాలనలో ఆర్టీసీ చిన్నాభిన్నమైంది. అప్పటి పాలకులు ఎంత కఠినంగా వ్యవహరించారో మీకందరికీ తెలుసు. గత పాలకుల మాదిరిగా మేము వ్యవహరించబోం. ఆర్టీసీకి సంబంధించిన పాలన, విధానపరమైన నిర్ణయాలపై చర్చిద్దాం. కార్మికుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించు కుందామని భట్టి అన్నారు. మొత్తం 32 డిమాండ్లను జేఏసీ నేతలు మంత్రుల ముందు ఉంచారు. ఇప్పటికే 29 డిమాండ్లపై సానుకూలంగా ఉన్నామని మంత్రి పొన్నం ప్రకటించిన నేపథ్యంలో.. మూడు కీలక డిమాండ్లపై మంత్రులు, జేఏసీ నేతలు చర్చిస్తున్నారు. ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘాలకు గుర్తింపు, పీఆర్‌సీపై చర్చలు కొనసాగుతున్నాయి. ఆర్టీసీ బోర్డు పరిధిలోని సమస్యలను యాజమాన్యం, ఉద్యోగులు పరిష్కరించుకోవాలని.. ప్రభుత్వ పరిధిలోని అంశాలను పరిష్కరిస్తామని మంత్రులు తెలిపారు.

## నర్సంపేట వెళ్లకుండా బిఆర్ఎస్ నేతల అడ్డగింత

### మాజీమంత్రి శ్రీనివాసగౌడ్ తదితరుల అరెస్ట్

జనగామ,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ అంతిమ యాత్రలో పాల్గొనడానికి వరంగల్ జిల్లా నర్సంపేట వెళ్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను స్టేషన్ ఘనాపూరం మార్గ మధ్యలో అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అంతకుముందు మాజీ హోంమంత్రి సబితా ఇంద్రా రెడ్డి, మాజీ ఎంపీలు వినోద్ కుమార్, మాలోతు కవితను జనగామ జిల్లా రఘునాథపల్లి టోల్ గేట్ వద్ద పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న జనగామ శాసనసభ్యుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి వెంటనే రఘునాథపల్లి పోలీస్ స్టేషన్‌కు కార్యకర్తలతో చేరుకొని, స్టేషన్ ఎదురుగా బైఠాయించారు. బీఆర్ఎస్ నాయకులను విడుదల చేయాలని నినాదాలు చేశారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా, వారి మరణానికి కారణమైందని ఆరోపించారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి వారి అపాయింట్మెంట్ డేటును ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ఆర్టీసీ కార్మికులకు అఖిలపక్షం మద్దతు

మూడవపేజీ తరువాయి..

ఆధ్వర్యంలో మూడోరోజు ఉధృతంగా కొనసాగుతున్న సమ్మెలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని మాట్లాడారు. కార్మికులు పట్టుదలతో తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాడాలే కానీ ప్రాణాలు తీసుకోవద్దని కోరారు. అనంతరం మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు కార్మికుల ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. ఆర్టీసీ సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో మద్దతునిస్తుందని, తానే ముందుండి సమ్మెకు నాయకత్వం వహిస్తానని తెలిపారు. కార్మికులు ఎలాంటి తొందరపాటు చర్యలకు పాల్పడవద్దని, శాంతియుతంగా సమ్మె నిర్వహించాలని ఎలాంటి పరిస్థితుల్లోనూ ప్రాణాలు తీసుకోవద్దని కోరారు. అనంతరం కొత్తగూడెం మేయర్ మూడు గణెళిష్, భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, సిపిఎం రాష్ట్ర నాయకుడు పోతినేని సుదర్శన్, జై భీమ్ రావు పార్టీ రాష్ట్ర నాయకుడు యెర్ర కామేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రజాపన్న నాయకులు మధు, సంజీవ్, సురేందర్, కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, భారతీయ జనతా పార్టీ నాయకుల తో పాటు పలు పార్టీలకు కార్మిక సంఘాలకు చెందినవారు మాట్లాడుతూ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఆర్టీసీ జేఏసీ నాయకులు బి.ఎన్.రావు, నజీర్, భాస్కర్, సరస్వతి, రేణుక, రహంతుల్లా, సైదులు, శేషు, రాటి పాల్గొన్నారు. కాగా మృతిచెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్‌కు నివాళులర్పిస్తూ ఆయన చిత్రపటాన్ని ప్రదర్శించారు.



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 25 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 48 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: షష్ఠి - 19:05:09 వరకు నక్షత్రంమూల - నిండా రాత్రి వరకు కరణంవణిజ - 19:05:09 వరకు పక్షంకృష్ణ యోగంవారీయన - 17:09:13 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా శిఖాగోయల్

- ఫ్యూచర్ సిటీ కమిషనర్‌గా తరుణ్ జోషి
- రాష్ట్రంలో ఏడుగురు ఐపిఎస్‌ల బదిలీలు

హైదరాబాద్,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ఏడుగురు సీనియర్ ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు.

మిగతా1 2లో..

## తదుపరి డీజీపీగా సీవీ ఆనంద్?

### 30న శివధర్ రెడ్డి పదవీ విరమణ

హైదరాబాద్,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): తెలంగాణ నూతన డీజీపీగా సీవీ ఆనంద్‌ను నియమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నెల 30న ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి పదవీ విరమణ చేయనున్నారు. ఆ తర్వాత సీవీ ఆనంద్ మే మొదటి వారంలో బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం హోం శాఖ ప్రత్యేక

మిగతా 2లో..



## హుగ్లీ నదిలో ప్రధాని విహారం

- బెంగాలీల్లో గంగానదికి ప్రత్యేకత ఉంది
- ఎక్స్ వేదికగా ఫోటోలు పంచుకున్న మోడీ

కోల్‌కతా,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ పశ్చిమ బెంగాల్లో పర్యటిస్తున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని హుగ్లీ నదిలో బోట్ రైడ్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా కెమెరాను చేతపట్టి నది అందాలను క్లిక్‌మనిపించారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఆయన ఎక్స్‌లో పంచుకున్నారు. హుగ్లీ నది బెంగాల్ సంస్కృతితో ముడిపడి ఉందని మోదీ పేర్కొన్నారు. బెంగాలీల జీవితాల్లో గంగానదికి ఒక ప్రత్యేక స్థానం ఉందని, దాని జలాలు

మిగతా 2లో..

# ముత్తోజిపేటలో తీవ్ర ఉద్రిక్తత

## శంకర్ గౌడ్ మృతదేహాన్ని డిపోకు తీసుకెళ్లకుండా అడ్డంకులు

- పోలీసుల తీరుపై మండిపడ్డ ఆర్టీసీ కార్మికులు
- సిఎం రేవంత్ సంతాపం, మంత్రి పొన్నం సంతాపం
- డిపోకు తీసుకెళితే నష్టమేంటని బండి సంజయ్ ప్రశ్న
- ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య బాధాకరం
- ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే: బండి సంజయ్ వ్యాఖ్య
- ఈ బలిదానం తీవ్రంగా కలచివేసింది: హరీష్ రావు
- ముగిసిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ అంత్యక్రియలు

వరంగల్,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజిపేటలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతదేహాన్ని డిపో వరకు తీసుకెళ్లేందుకు కార్మికులు యత్నించారు. నర్సంపేట డిపో వద్ద మృతదేహానికి నివాళులర్పిస్తామని చెప్పారు. అందుకు పోలీసులు అంగీకరించలేదు. మృతదేహాన్ని తీసుకెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, కార్మికులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా కార్మికులు నినాదాలు

మిగతా 2లో..



## ఆమ్‌ఆద్మీ పార్టీకి భారీ షాక్

### బిజెపిలో చేరుతున్న రాఘవచద్దా




న్యూఢిల్లీ,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): ఆమ్‌ఆద్మీ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ రాజ్యసభ సభ్యుల్లో ముగ్గురు పార్టీకి గుడ్‌బై చెప్పి.. బీజేపీలో చేరబోతున్నారు. వీరిలో ప్రస్తుతం రాజ్యసభ ఆప్ డిప్యూటీ లీడర్ అశోక్ కుమార్ మిట్టల్ కూడా ఉన్నారు. ఇటీవలే రాఘవ్ చద్దాను రాజ్యసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి నుంచి తొలగించిన ఆప్.. ఆయన స్థానంలో అశోక్ మిట్టల్‌ను నియమించింది. కానీ, ఇప్పుడు ఆయన కూడా పార్టీని వీడి బీజేపీలో చేరబోతున్నారు. ఈ విషయాన్ని ఆప్ రాజ్యసభ సభ్యుడు, ఆ పార్టీ బహిష్కృత నేత రాఘవ్ చద్దా వెల్లడించారు. శుక్రవారం రాఘవ్ చద్దా,

మిగతా 12లో..

## ఆర్టీసీ సమ్మెలపై ప్రభుత్వం సానుకూలం

- సమ్మెపై జేఏసీతో మంత్రుల చర్చలు
- ఆర్టీసీని బలోపేతం చేద్దామన్న భట్టి

హైదరాబాద్,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): ఆర్టీసీ సమ్మెపై చర్చలు కొలిక్కి వచ్చినట్లేనని భావిస్తున్నారు. ప్రభుత్వం కూడా కార్మికుల పట్ల సానుకూలతతో ఉన్నట్లు సమాచారం. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ కొనసాగుతోంది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చాలా బాధాకరమని



మిగతా 2లో..

## ఆర్టీసీ కార్మికులకు అఖిలపక్షం మద్దతు

### పోరాటం చేయాలే తప్ప ప్రాణాలు తీసుకోవద్దు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హితవు

కొత్తగూడెం,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): తెలంగాణ ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మె విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆర్టీసీ సమ్మెకు తమ పూర్తి మద్దతు ఉందని అన్నారు. ఆర్టీసీ జాబ్

మిగతా 2లో..

## ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వం నిర్లక్ష్యం

- సమస్యను పరిష్కరించకుండా కమిటీలతో కాలయాపన
- బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మండిపాటు

హైదరాబాద్,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు మండిపడ్డారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోకుండా తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆర్టీసీ సమ్మె సమస్యను పరిష్కరించాల్సింది పోయి కమిటీల పేరుతో కాలయాపన చేయడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసింది. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన పోరుబాట చివరకు సమ్మెకు దారితీసి.. తద్వారా రాష్ట్రంలో పరిస్థితిని ఆందోళనకరంగా మార్చిందన్నారు.

మిగతా 2లో..



## పారిశ్రామికవేత్తల ఆమోదంతోనే హిల్ట్ పాలసీ

- పరిశ్రమలను ఓఆర్‌ఆర్‌కు అవతల తరలించే ప్రతిపాదన
- నగరంలో కాలుష్యరహిత వాతావరణం కోసం కృషి
- చైనా తరహాలో ఇండస్ట్రియల్ బ్లాక్ అభివృద్ధి
- భూమలు ధరలను పెంచడానికి నిర్ణయం
- కేబినేట్ కమిటీ భేటీలో డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశం అయింది. సవరించిన మార్కెట్ విలువలను అమలు చేయాలని నిర్ణయించింది. మే మొదటి వారం నుంచి రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్ ధరలు పెరగనున్నాయి. పారిశ్రామికవేత్తల ఆమోదంతోనే హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ హిల్ట్ పాలసీ అమలుకానున్నట్లు కేబినెట్ సబ్ కమిటీ తెలిపింది. ఓఆర్ఆర్ బయట ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. ఆదాయ సమీకరణపై అశ్రద్ధ వహిస్తే వేటు తప్పదని అధికారులను కేబినెట్ సబ్ కమిటీ హెచ్చరించింది. కొత్త ఇండస్ట్రియల్ పాలసీలో కార్మికుల వసతి కోసం డార్మెటరీలు తప్పనిసరి చేసింది. కాగా, రాష్ట్రంలో వ్యవసాయ భూముల మార్కెట్ విలువ గరిష్ఠంగా రెండు నుంచి మూడు రెట్లు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎకరాకు 6 లక్షల రూపాయలుగా ఉన్న విలువ 12 లక్షల రూపాయల నుంచి 18 లక్షల రూపాయల వరకు పెరిగే అవకాశం ఉంది. హైదరాబాదు నగరం తో పాటు, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన హైదరాబాద్ ఇండస్ట్రియల్

మిగతా 12లో..

## 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- 8,500 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ఇప్పటికే 5,000 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు
- ఎప్పటికప్పుడు ధాన్యాన్ని తరలించేందుకు రవాణ వసతి
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్

హైదరాబాద్,ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి) : రబీ సీజన్ లో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 20 జిల్లాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరుతుండడంతో కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయని సాగు ఆలస్యం అయినందున మరో 13 జిల్లాల్లో కొనుగోలు ప్రక్రియ ఇంకా మొదలు పెట్టలేదని ఆయన పేర్కొన్నారు. రబీ సీజన్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై శుక్రవారం రోజున డాక్టర్ బి.ఆర్. అంబెడ్కర్ సచివాలయంలో పౌర సరఫరాల శాఖాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, అడిషనల్ డైరెక్టర్ రోహిత్ సింగ్ డిప్యూటీ కమిషనర్ కొండల్ రావు,జెనరల్ మేనేజర్ ధాన్యం కొనుగోళు ÷నాన్స్,మార్కెటింగ్‌లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మిగతా 12లో..

## మణిపూర్‌లో మళ్లీ ఘర్షణలు

### తాజాగా ముగ్గురు మృతి

ఇంఫాల్,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): కుకీ–నాగా తెగల మధ్య మణిపూర్‌లో ఘర్షణలు ఆగడం లేదు. తాజాగా ఇరువర్గాల మధ్య చెలరేగిన ఘర్షణల్లో ముగ్గురు మరణించారు. మరికొందరు గాయపడ్డారు. ఈ ఘటన మణిపూర్, ఉక్రుల్ జిల్లాలో శుక్రవారం జరిగింది. మృతుల్లో ఇద్దరు కుకీ తెగకు చెందిన వారు కాగా, మరొకరు తంగ్‌కుల్ నాగా

మిగతా 12లో..

## కేదార్‌నాథ్‌కు భారీగా తరలివస్తున్న భక్తులు

డెహ్రాడూన్,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): చార్‌ధామ్ యాత్రలో భాగంగా కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలు తెరుచుకున్నాయి. గఢ్వాల్ హిమాలయాల పర్వత శ్రేణిలోని ఈ ఆలయానికి తొలి రోజే భక్తులు పోటెత్తారు. వేలాదిగా భక్తులు తరలి రావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి. ఒకానొక దశలో భక్తులను కట్టడి చేయడం ఆలయ సిబ్బందికి కష్టతరంగా మారింది.

మిగతా 12లో..

## తెలంగాణలో మరో కొత్త పార్టీ

- నేడు పార్టీపేరును ప్రకటించనున్న కవిత
- కార్యకర్తల సమక్షంలో జెండా, ఎజెండా వెల్లడి
- తెలంగాణ ప్రజా జాగృతి అంటూ ప్రచారం



హైదరాబాద్,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): తెలంగాణలో మరో కొత్త పార్టీ పురుడుపోసుకుంటుంది. శనివారం కవిత కొత్త పార్టీ ప్రకటించబోతున్నారు. పార్టీ పేరు ప్రకటన విడుదల కాబోతున్నది. శనివరాం ఉదయం 10 గంటలకు.. కవిత తన పార్టీ పేరును ప్రకటించబోతున్నారు. జెండా, ఎజెండా విడుదల చేయబోతున్నారు. తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు కాబోతున్నది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, కామ్రేడ్ పార్టీలకు ధీటుగా పోరాటానికి సిద్ధం అవుతున్న కవిత పార్టీ ప్రకటన ఎలా ఉండబోతుంది అనేది ఉత్కంఠ రేపుతోంది.

## రాష్ట్రస్థాయిలో మెరిసిన గద్వాల మహిళా పోలీసులు

### వ్యాసరచన పోటీల్లో విజయఢంకా

గద్వాల ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి ప్రతినిధి): శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తూనే,మేధోపరమైన సృజనాత్మకతలోనూ తమ ప్రతిభను జోగులాంబ గద్వాల జిల్లా పోలీసు శాఖ మరోసారి చాటుకుంది.పోలీస్ అమరవీరుల దినోత్సవం అక్టోబర్ 21 సందర్భంగా 2025 లో రాష్ట్రవ్యాప్తంగా పోలీసు సిబ్బంది మధ్య నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జిల్లాకు చెందిన ఇద్దరు మహిళా పోలీసు సిబ్బంది అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి తృతీయ బహుమతులను కైవసం చేసుకుని జిల్లా కీర్తి ప్రతిష్ఠలను నలుదిశలా చాటారు.జిల్లాలోని భరోసా సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న





డబ్ల్యూఎస్ఐ బి.తారక,"క్రింది స్థాయిలో పోలీస్ వ్యవస్థ బలోపేతం"అనే అంశంపై లోతైన విశ్లేషణతో వ్యాసాన్ని సమర్పించి ఎస్సై,ఆపై ర్యాంక్స్ విభాగంలో రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతిని సాధించగా,మహిళా కానిస్టేబుల్ ఎ. శ్రీలత"పని ప్రదేశాల్లో లింగ వివక్షత"అనే సామాజిక అంశంపై ప్రభావవంతమైన అభిప్రాయాలను వ్యక్తం చేసి పీసీ నుండి ఎఏఎస్సై విభాగంలో రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతిని అందుకున్నారు.ఈ విజేతలకు హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో 22-04-2026 న డీజీపీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి.శివధర్ రెడ్డి, స్వయంగా ప్రశంసా పత్రాలు, రూ.10,000లు నగదు పురస్కారాలను చెక్ రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు విజేతలను అభినందిస్తూ,సామాజిక అంశాలపై పట్టు సాధించి జిల్లా పోలీసు శాఖ ప్రతిష్ఠను మరో మెట్టు పైకి తీసుకెళ్లడం గర్వకారణమని కొనియాడారు.జిల్లా పోలీసు అధికారులు,తోటి సిబ్బంది ఈ అపురూప విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## కోటకొండలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన

### వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి డైరెక్టర్ శరణప్ప

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి డైరెక్టర్ శరణప్ప కోటకొండ ఐకెపి మహిళా సంఘం 1 ఆధ్వర్యంలో ఒక వరి






కొనుగోలు కేంద్రం, అభిరామి రైతు ఉత్పత్తి దారుల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరూ వరి కొనుగోలు కేంద్రాల దగ్గరికి వరి పంట ఇవ్వాలని ప్రభుత్వం రైతులకు లాభాదాయక మద్దతు ధర ఇస్తుందని కాబట్టి రైతులందరూ వరి పంట కొనుగోలు కేంద్రాలకే వరి పంట ఇవ్వాలని, రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు రైతులకు , రైతులు తమకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మా దృష్టికి తీసుకురావాలని అన్నారు , అలాగే వరి కొనుగోలు కేంద్రాలు వారు కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా రైతులు వచ్చిన వారికి తాగడానికి మంచినీరు సంచులు అన్ని అందుబాటులో ఉంచాలని వారికి కూడా సూచన చేశారు, ఈ కార్యక్రమంలో కోటకొండ సర్పంచ్ వెంకట్రాములు గౌడ్, మాజీ సర్పంచ్ జయలక్ష్మి , తిరుమలాపురం సర్పంచ్ లక్ష్మయ్య ఉపసర్పంచ్ రాజు ఊట కుంట తండా సర్పంచ్ వెంకట నాయక్, బండ గుండ సర్పంచి రాంచందర్, అభంగాపురం సర్పంచ్ రవి, అధికార ప్రతిపక్షాల అన్ని గ్రామాల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులకు..

- సిఐటియు ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం
- ఆర్టీసీ కార్మికులు గొంతెమ్మ కోరికలు ఏమి కోరలేదు

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి ) తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల గా గుర్తించి ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వంలో విలీనం చేయాలని సిఐటియు నాయకుడు శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఆర్టీసీ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 50 రోజుల పైన తమ



న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, జెఏసి ఆధ్వర్యంలో సమ్మె కొనసాగిస్తే... అప్పటి కెసిఆర్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహార శైలిని అవలంబించిందని శంకర్ నాయక్ పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలోనైనా కార్మికులు కర్షకులతో పెట్టుకున్న ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయాయని ఆయన ఆరోపించారు. అదేవిధంగా రేవంత్ రెడ్డి సర్కారు కూడా ఆర్టీసీ కార్మికుల కోరికలు నెరవేరుస్తూ... మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వీలినం చేస్తామన్న మాట గాలి మాటగా మిగిలిందన్నారు. ఆర్టీసీ కార్మికులు తమకు చెందాల్సిన న్యాయపరమైన కోరికలనే కోరారు తప్ప... గొంతమ్మ కోరికల వేమి కోరలేదని.. ప్రభుత్వం ఎందుకు పరిష్కరించడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు

## “ధైర్యం ఉంటే రాజీనామా చేసి రా... కురుమూర్తి స్వామి సాక్షిగా నిజం తేల్చుకుందాం!”

- నువ్వు గెలిస్తే నేను ఎమ్మెల్యే గా మళ్ళీ పోటీ చేయను.....
: జీఎంఆర్ కు సవాల్ విసిరిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి
- నీ తమ్ముడు కట్టిన చెక్‌డ్యాంలు మొదటి వానకే కొట్టుకుపోయాయి... - కూకట్‌పల్లిలో ఏం చేస్తున్నావో మాకు తెలుసు...
- భాష మార్చుకోకపోతే వీడియోలు, ఫోటోలు బయటపెడతాం”

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి బ్యూరో ): దేవరకద్ర రాజకీయాల్లో మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. ప్రస్తుత ఎమ్మెల్యే జీఎంఆర్‌పై మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతూ సంచలన ఆరోపణలు గుప్పించారు. దేవరకద్రలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. ప్రజలు అవకాశం ఇచ్చారని మొదట్లో మౌనం పాటించామని, కానీ ఇప్పుడు తమపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. “చదువుకున్న వాళ్లు రాజకీయాల్లోకి వస్తే ప్రజలకు మేలు జరుగుతుందని అనుకున్నాం... కానీ ఇక్కడ న్యాయవాదిగా తనకున్న తెలివిని తెలివి ప్రజలపై అక్రమ కేసులు పెట్టడానికి వాడుతున్నారు” అని విమర్శించారు.

సివిల్ ఇంజనీర్ అయిన తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ నుంచి గ్రావిటీ కెనాల్ ద్వారా 11 గ్రామాలకు సాగునీరు అందించామని, పెద్ద వాగు, ఊకచెట్టు వాగులపై 36



చెక్‌డ్యాంలు నిర్మించామని తెలిపారు. రెండు వాగులను సజీవంగా ఉంచామని, బందర్‌పల్లి వద్ద అతి తక్కువ ఖర్చుతో చెక్‌డ్యామ్ నిర్మించామని చెప్పారు. కరివెన రిజర్వాయర్ పాలమూరు ప్రాజెక్ట్ డిజైన్‌లో లేకపోయినా, స్వయంగా ప్రయత్నించి చేర్పించామని, చెరువుల నుంచి మట్టి తీసి రిజర్వాయర్లు నిర్మించడం ద్వారా నీటి నిల్వ పెంచామని వివరించారు. “రిజర్వాయర్ నిర్మాణం అంటే కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టి అవసరం... అది లేకుండా ఎలా కడతావో చూద్దాం” అంటూ సవాల్ విసిరారు. ప్రస్తుత ఎమ్మెల్యే అడ్వకేట్ అనుభవాన్ని ఉపయోగించి ఎఫ్‌ఐఆర్‌లు, సెక్షన్‌లు, చార్జ్‌షీట్లు ఎలా పెట్టాలో పోలీసులకు చూపిస్తున్నారని, చిన్న విషయానికే కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారని ఆరోపించారు. “ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలం మార్చమంటే కేసు పెట్టి జైలులో పెట్టావ్... పదేళ్ల నాటి కేసులు తీసి వేధిస్తున్నావ్... ఇదే గతి రేపు నీతో ఉన్న కాంగ్రెస్ నాయకులకు కూడా వస్తుంది” అని హెచ్చరించారు.

“కురుమూర్తి స్వామి సాక్షిగా చెప్తున్నా... నల్లమట్టి అమ్మలేదు, అవినీతి చేయలేదు. నువ్వూ రా... ఇద్దరం దేవుడి ముందు ప్రమాణం చేద్దాం. ఎవరు తప్పు చేశారో దేవుడే తీర్పు చెప్తాడు” అని ఘాటుగా అన్నారు.



“100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని బాండు పేపర్‌పై సంతకం పెట్టావ్... ఇప్పుడు ఏమైంది.? ధైర్యం ఉంటే రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయ్. నువ్వు గెలిస్తే నేను ఇక రాజకీయాల్లో పోటీ చేయను” అంటూ బహిరంగ సవాల్ విసిరారు.
నియోజకవర్గంలో ఇసుక దందా జోరుగా సాగుతోందని, ప్రతి మండలంలో అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని ఆరోపించారు. “ప్రతి బండికి రేట్ కట్టి డబ్బులు వసూలు చేస్తున్నారు... ఇది ప్రజల దోపిడీ కాదు మరేంటి?” అని ప్రశ్నించారు.
ఎన్నికల అఫిడవిట్‌లో తన ఆస్తులన్నీ వెల్లడించానని, దానికి మించి ఉంటే ప్రజలకు ఇస్తానని ప్రకటించారు. “నువ్వు అడ్వకేట్‌గా పని చేసి కొల్లూరులో వంద కోట్లు పెట్టి భూములు కొన్నావా?” అంటూ ప్రత్యక్ష ప్రశ్నలు సంధించారు.
ఇంటిగ్రేటెడ్ స్కూల్ విషయంలో చర్చించకుండా మొండిగా వ్యవహరిస్తున్నారని, ప్రజల సమస్యలపై స్పందించడంలో విఫలమయ్యారని విమర్శించారు.

“మేము తెచ్చిన పనులకు బోర్డులు పెట్టుకోవడం మీ అలవాటు అయింది... దేవరకద్రలో ఎక్కడ చూసినా కేసీఆర్ చేసిన పనులే కనిపిస్తాయి” అన్నారు.
“నీ తమ్ముడు కట్టిన చెక్‌డ్యాంలు మొదటి వానకే కొట్టుకుపోయాయి...
కూకట్‌పల్లిలో ఏం చేస్తున్నావో మాకు తెలుసు... భాష మార్చుకోకపోతే వీడియోలు, ఫోటోలు బయటపెడతాం” అంటూ హెచ్చరించారు.
దేవరకద్ర నియోజకవర్గంలో అక్రమ కేసులు పెరిగి రికార్డులు సృష్టించాయని, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఇది మొదటిసారి జరుగుతోందని విమర్శించారు. “డిసెంబర్ 9 వరకు టైమ్ ఇస్తున్నా... పని తీరు మార్చుకోకపోతే ప్రజలే తగిన తీర్పు ఇస్తారు” అంటూ ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఘాటుగా హెచ్చరించారు.

## నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణతో బంగారు భవిష్యత్ - అదనపు కలెక్టర్ పిలుపు

### - ఉచిత శిక్షణతో ఉద్యోగాలు, స్వయం ఉపాధికి అవకాశాలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి బ్యూరో ) నిరుద్యోగ యువత ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ‘నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్’ ఆధ్వర్యంలో నిర్వహించిన నైపుణ్య అభివృద్ధి శిక్షణ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు ప్రభుత్వం నాక్ ద్వారా మూడు నెలల పాటు ఉచిత శిక్షణ అందిస్తున్నదని తెలిపారు. గృహ నిర్మాణం, ఎలక్ట్రికల్ వైరింగ్, ప్లంబింగ్, వెల్డింగ్, టైలరింగ్, భూమి సర్వే వంటి విభిన్న రంగాల్లో శిక్షణ పొందడం ద్వారా యువత స్వయం ఉపాధి అవకాశాలతో పాటు ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు పొందే అవకాశాలు కూడా ఉన్నాయని అన్నారు. ప్రతి సంవత్సరం సంబంధిత సంక్షేమ శాఖలు నోటిఫికేషన్ విడుదల చేస్తాయని, అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని నాక్ సహాయ సంచాలకులు శివ శంకర్ సూచించారు. బోయేపల్లి గేటు వద్ద ఉన్న నాక్ శిక్షణ కేంద్రంలో అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.



2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 800 మందికి శిక్షణ ఇచ్చి, వారిలో 200 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించినట్లు వెల్లడించారు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల, కనీసం 5వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదివిన నిరుద్యోగ యువతి, యువకులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు అదనపు కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. జిల్లా షెడ్యూల్ తెగల అభివృద్ధి శాఖ అధికారి ఛత్రు నాయక్, షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారి సునీత, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

## యువతకు నైపుణ్యాభివృద్ధి అత్యవసరం:అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి ప్రతినిధి): యువత తాము ఎంచుకున్న రంగంలో రాణించాలంటే చదువుతోపాటు సంబంధిత రంగాల్లో నైపుణ్యాభివృద్ధి ఎంతో అవసరమని అదనపు కలెక్టర్ (రెవిన్యూ)లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఉన్నత విద్య పూర్తయ్యాక ఉద్యోగం వచ్చేవరకు ఖాళీగా ఉండకుండా ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉంటే మెదడు చురుకుగా పనిచేస్తుందని,ఉత్సాహం పెరుగుతుందని తెలిపారు.ప్రభుత్వం యువతకు కల్పిస్తున్న పెరిగిందని,వాటి ద్వారా మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు.యువత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)టెక్నాలజీపై అవగాహన పెంపొందించుకుని సృజనాత్మక ఆవిష్కరణలకు ముందుకు రావాలని సూచించారు.ఉద్యోగాల కోసం మాత్రమే





భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలోని సంక్షేమ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం గద్వాల అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్(ఏటీసీ)లో విద్యావంతులైన నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ,ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)నర్సింగరావుతో కలిసి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులు చేస్తున్న వృత్తులు,వ్యవసాయం వంటి పనుల్లో ఖాళీ సమయాల్లో సహకరిస్తే ఆయా రంగాలపై పట్టు పెరగడమే కాక సామాజిక పరిస్థితులపై అవగాహన కలుగుతుందన్నారు.ఏటీసీలో అందిస్తున్న శిక్షణను ఉపాధి అవకాశాలను వినియోగించుకుని ఆర్థికంగా ఎదగడంతో పాటు మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) నర్సింగరావు మాట్లాడుతూ,సంక్షేమ వారోత్సవాల ద్వారా ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి శిక్షణలపై విద్యార్థుల్లో విస్తృత అవగాహన కల్పిస్తోందన్నారు.గద్వాల ఏటీసీలో 172 సీట్లు భర్తీ అవుతున్నాయని,విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.అలంపూర్ నియోజకవర్గంలో కూడా త్వరలో ఏటీసీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఒకప్పుడు ఇంజనీరింగ్ కోర్సులకు ఉన్న డిమాండ్ ప్రస్తుతం పాలిటెక్నిక్ కోర్సులకు కాకుండా సబ్సిడీ రుణాలతో స్వయం ఉపాధి, పరిశ్రమలు స్థాపించి ఇతరులకు ఉపాధి కల్పించే దిశగా ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత,బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా, డీఈవో విజయలక్ష్మి ,డిడబ్ల్యుఓ సునంద,ఉపాధి కల్పనాధికారి చరణ్ దీప్,జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వరగౌడ్,డిఐఈఓ హృదయరాజ్,ప్రత్యేక అధికారి నూకరాజు,ఏఎస్డిఓ నాగరాజు,వివిధ కళాశాలల ప్రధానాచార్యులు,వసతి గృహ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## చాకచక్యంగా దొంగల పట్టివేత - మహబూబ్‌నగర్ రూరల్ పోలీసుల సక్సెస్ ఆపరేషన్

### - రూ.1.40 లక్షల ఆస్తి స్వాధీనం... ఒకరు పరారీ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ రూరల్ పోలీసుల చాకచక్యంతో దొంగతనం కేసు వేగంగా ఛేదించబడింది. క్రైమ్ నం.181/2026 కు సంబంధించిన ఈ కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా, మరో నిందితుడు పరారీలో ఉన్నాడు.
ఈ ఘటన ఈ నెల 4వ తేదీ అర్ధరాత్రి హౌసింగ్ బోర్డ్ కాలనీ, పిస్తా హౌస్ సమీపంలో చోటుచేసుకుంది. బాధితుడు శ్యామసుందర చారి నివాసంలోకి చొరబడిన నిందితులు బంగారు, వెండి ఆభరణాలను దొంగిలించినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల దర్యాప్తులో కిరణ్ పాటిల్ అలియాస్ బాక్సర్ (కర్ణాటక), మహమ్మద్ షేక్ (హైదరాబాద్)లను అదుపులోకి తీసుకోగా, మహమ్మద్ సోహైల్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.
నిందితుల వద్ద నుండి సుమారు రూ.1.40 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో బంగారు చైన్, బ్యాంగిల్, ఉంగరాలు, మాంగల్యం, వెండి గజ్జెలు, మొలతాడు, లక్ష్మీదేవి వెండి విగ్రహం ఉన్నాయి. అదనంగా దొంగతనాలకు ఉపయోగించే టూల్ కిట్, పిక్యాక్స్, చిసెల్స్, కట్టింగ్ ప్లయర్, స్క్రూడ్రైవర్, కత్తులు, రెండు మొబైల్ ఫోన్లు కూడా స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి పర్యవేక్షణలో మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. జడ్చర్ల బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. అరెస్ట్ చేసిన నిందితులను జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించగా, పరారీలో ఉన్న మూడో నిందితుడి కోసం పోలీసులు




గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ప్రజలు తమ ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గాంధీ నాయక్ సూచించారు.

## ప్రజాసమస్యలపై వెంటనే స్పందించాలి - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి

### - 99 రోజుల ప్రగతి ప్రణాళికపై సమగ్ర సమీక్ష... తాగునీరు, శుభ్రత, వైద్యంపై కీలక ఆదేశాలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రజలకు సంబంధించిన సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో “ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక – 99 రోజుల కార్యక్రమం” అమలుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల లబ్ధి ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు





బాధ్యతతో పనిచేయాలని సూచించారు. తమ శాఖల పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే గుర్తించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా మిషన్ భగీరథ ద్వారా ఎత్తైన ప్రాంతాలకు నీటి సరఫరాలో ఉన్న లోపాలను వెంటనే సరిచేయాలని తెలిపారు. అవసరమైన చోట బోర్ల త్రవ్వడం, ఫ్లషింగ్ పనుల కోసం నిధుల ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు.
నగరంలో రోజుకు సుమారు 100 మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ వల్ల ఉత్పత్తి అవుతున్న మీథేన్, రసాయనాల ప్రభావంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ, బయో మైనింగ్ కోసం ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. మురుగు నీటి పారుదల కోసం మంజూరైన మూడు ఎస్టీపీ ల పనులను వేగవంతం చేయాలని, భూసమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. నగరంలోని పార్కులపై ఆక్రమణలను తొలగించి రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
వైద్య శాఖలో మందుల కొరత లేదని అధికారులు తెలిపిన నేపథ్యంలో, వైద్యులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. పీహెచ్‌సీలు, అర్బన్ పీహెచ్‌సీలలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలని అన్నారు.
ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, బిల్లుల చెల్లింపులపై కూడా సమీక్ష నిర్వహించారు. రవాణా, పోలీస్, ఆర్&బి శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన అరైవ్ అలివ్ కార్యక్రమాన్ని అభినందించారు.
అన్ని శాఖల పనితీరును నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రతి నెలా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.
సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సహా జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మే డే ఉత్తమ సురక్షిత అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట, ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)

మే డే పురస్కారాలను పురస్కరించుకుని పరిశ్రమల రంగంలో ‘ఉత్తమ సురక్షిత అవార్డుల’ ఎంపిక కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నారాయణపేట జిల్లా కార్మిక శాఖ అధికారి పి. మహేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పరిశ్రమల యజమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, అర్హత గల వారు తమ దరఖాస్తులను ఈ నెల 27వ తేదీలోపు జిల్లా కార్మిక శాఖ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. నిర్ణీత గడువులోపు దరఖాస్తులు అందజేయాలని ఆయన స్పష్టం చేశారు.


(P. MAHESH KUMAR)
LABOUR OFFICER
Narayanpet
To
The public Relation officer
Narayanpet Dist for
wide publication.

## 28న హిందూ ధర్మ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**– డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్**



**పరకాల, ఏప్రిల్ 24, (ప్రజా జ్యోతి) :** ఈనెల 28న పరకాల పట్టణంలోని గొడ్ల అంగడి ప్రాంతంలో నిర్వహించనున్న హిందూ ధర్మ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో హిందువులు తరలి రావాలని కోరారు. శుక్రవారం పట్టణంలోని పద్మశాలి భవనంలో కమిటీ అధ్యక్షుడు కొలుగూరి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గౌరవ అధ్యక్షుడు డాక్టర్ నాగ బండి విద్యాసాగర్, ప్రముఖ వైద్యుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సమాజాన్ని చైతన్యపరిచి ఒక తాటిపైకి తీసుకురావడమే సమ్మేళన లక్ష్యమని తెలిపారు. దేశ సమైక్యతకు హిందువుల ఐక్యత కీలకమని, రాబోయే తరాలకు సంస్కృతి, సంప్రదాయాలను అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కుటుంబ వ్యవస్థ బలోపేతానికి హిందూ గ్రంథాలను చదవాలని సూచించారు. విదేశీ సంస్కృతి ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో మన సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఇతర మతాలను గౌరవిస్తూ మన మతాన్ని మరింత పటిష్టం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పరకాల పట్టణంలో జరుగుతున్న హిందూ ధర్మ సమ్మేళనానికి ప్రతి ఒక్క హిందువు తమ కుటుంబ సభ్యులతో పాటు మన పక్కనున్న బంధువులను కూడా తీసుకొచ్చి సమ్మేళనాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ ప్రధాన కార్యదర్శి సాంబశివుడు, ఉపాధ్యక్షుడు పాపిరెడ్డి, కోశాధికారి సీపీ యుగేంద్ర చారి, కౌన్సిలర్ కుక్కల విజయ్ కుమార్ ,గాజుల నిరంజన్, ఆకుల శ్రీధర్, అడగాని జనార్దన్ రావు, మడికొండ సంపత్, పల్నాటి సతీష్ , బోయిన విజయ్, పావుశెట్టి అనిల్ కుమార్,సుమలత,కవిత తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలి

**– ఎండల నేపథ్యంలో జాగ్రత్త లు తీసుకోవాలి**
**– కేంద్రాలలో మౌలిక వసతులు ఉండాలి**
**– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :** రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం జనగామ మండలం ఓబుళకేశవపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించి కొనుగోలు పద్ధతిని పరిశీలించారు. ఇప్పటి వరకు కేంద్రానికి వచ్చిన ధాన్యం వివరాలు, కొనుగోలు అయిన ధాన్యం ఎంత, మిల్లులకు రవాణా చేసినది ఎంత అని మొదలుగు వివరాలను కలెక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం రాగానే టోకెన్ పద్ధతి ద్వారా ధాన్యం కొనుగోలు జరగాలని, సరిపడ గన్ని బ్యాగులని అందుబాటులో పెట్టుకోవాలని, కొనుగోలు అయిన ధాన్యం వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని, వెంట వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని, వేసవి ఎండల దృష్ట్యా ప్రతీ కేంద్రంలో రైతుల సౌకర్యర్థం మౌలిక వసతులు ఉండాలని కలెక్టర్ తెలిపారు.

## ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యకు పాల్పడి ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం

**జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్కే సాగర్( RK నాయుడు)**



**నర్సంపేట ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :** ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ ఆర్టీసీ కార్మికుల సమస్యలను జనసేన పార్టీ రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లిన నియోజకవర్గ ఇంచార్జ్ మేరుగు శివకోటి యాదవ్ తమ డిమాండ్ల కోసం పోరాడుతున్న 38 వేల మంది ఆర్టీసీ కార్మికుల సమ్మెకు జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు దయచేసి ఆర్టిసి కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడి మీ కుటుంబాలను రోడ్డున పడేయకండి, గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా ఎంతో మంది బలిదానాలు ఇచ్చారు కానీ ఏ ప్రభుత్వము వారిని పట్టించుకున్నది లేదు. కాబట్టి ప్రాణాలు వదలడం కన్నా పోరాడి సాధించుకుందాం, 38 వేల మంది ఆర్టీసీ కార్మికుల డిమాండ్ల కోసం జనసేన పార్టీ మద్దతిస్తుంది. శంకర్ గౌడ్ ఇద్దరు కూతుళ్ళు,ఒక కొడుకు ఉన్నారని తెలిసింది. ఇప్పుడు వారు అండని కోల్పోయారు. కాబట్టి మరెవ్వరూ ఇలాంటి ఆత్మహత్యలకు పాల్పడవద్దు అని ప్రాధేయపడుతూ ఈరోజు నుండి ఆర్టీసీ కార్మికుల సమ్మెకు, వారి డిమాండ్లకు జనసేన పార్టీ నుండి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాము.

## ములుగు ఎస్పీ సమక్షంలో లొంగిపోయిన మావోయిస్టు సభ్యురాలు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా పోలీసు అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి,సంక్షేమం కోసం చేపట్టిన “పోరు కన్నా ఊరు మిన్న-మన ఊరికి తిరిగి రండి” అనే అవగాహన కార్యక్రమం ఫలితంగా, తెలంగాణ ప్రభుత్వం,పోలీస్ శాఖ కల్పిస్తున్న పునరావాస సదుపాయాల గురించి తెలుసుకొని,మావోయిజాన్ని విడిచిపెట్టి ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశ్యంతో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ప్లాటూన్ దళ సభ్యురాలు ముడియం రామే ఏ రజిత శుక్రవారం ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ సమక్షంలో జనజీవన స్రవంతిలో కలిశారు. జనజీవన స్రవంతిలో కలిసిన ఈ మహిళ మావోయిస్టు, సౌత్ బస్తర్ డివిజనల్ కమిటీ ఇంచార్జి,9వ ప్లాటూన్ కమాండర్ అయిన విజ్జాలు ఏ ఐతూ సమక్షంలో ప్లాటూన్ దళ సభ్యురాలు హోదాలో పనిచేశారు.తెలంగాణ ప్రభుత్వం దేశంలో అత్యుత్త మసరెండర్ పాలసీని అమలు చేస్తూ,జనజీవన స్రవంతిలో కలిసిన వారికి నగదు రివార్డు,వైద్య సేవలు, పునరావాస సహాయం, సమాజంలో తిరిగి స్థిర పడటానికి పూర్తి మద్దతు అందించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న మావోయిస్ట్ సభ్యులను జనజీవన స్రవంతిలో కలవమంటూ వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్,వివిధ మాధ్యమాల ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరెండర్ పాలసీలో భాగంగా ముడియం రామే ఏ రజితకు రూ. 25 వేల రూపాయలు తక్షణ పునరావాస ఆర్థిక సహాయం జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు.

# నిరుపేదల సొంతింటి కల నెరవేరడం ఆనందం







**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**హనుమకొండ, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా సొంతింటి కల నెరవేరుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజక వర్గానికి చెందిన వివిధ డివిజన్లలోని 256 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, ఏనుగుల మానస రాంప్రసాద్, జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నారని తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 2,000 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 20.80 కోట్లు జమ చేసినట్లు పేర్కొన్నారు. ఇంకా రూ. 42.03 కోట్లు విడుదల చేయడం జరుగుతోందని ఆన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఎలాంటి దళారి వ్యవస్థ లేకుండా పారదర్శకంగా పథకాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజలు డబ్బులకు ఆశపడి ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోవద్దని సూచించారు. రేషన్ కార్డులు, పింఛన్లు, ఉచిత విద్యుత్తు, మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఇప్పటివరకు 80 శాతం హామీలను నెరవేర్చామని, మిగిలిన వాటిని కూడా దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు. ఇంటి స్థలం లేని నిరుపేదలకు జీ ప్లస్ త్రీ విధానంలో ఇండ్లు నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నామని, ప్రభుత్వ భూములను గుర్తించి త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 28న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ, నిరుపేదలకు ఇండ్లు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా సొంతింటి కలను సాకారం చేస్తున్నారని పేర్కొన్నారు. లబ్ధిదారుల కళ్లల్లో కనిపిస్తున్న ఆనందం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ఇతర అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ‘హైదరాబాద్ వంద’ ప్రారంభం






**మూడు నెలల్లో వంద నగరాలకు విస్తరణ లక్ష్యం**

**హసన్ పర్తి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :** అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న సాంకేతిక సంస్థ ‘బోటెసిన్’ సంస్థ, తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో తన స్థానిక నగర సమాచార వేదిక ‘హైదరాబాద్ వంద’ను ప్రారంభించింది. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రముఖ నాయకుడు కే. తారక రామారావు సమక్షంలో నిర్వహించగా, వరంగల్‌లోని ప్రముఖ సాంకేతిక విద్యాసంస్థ కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఆధ్వర్యంలోని పరిశోధనా విభాగం ప్రతినిధులు హాజరయ్యారు. సంస్థాపకుడు అవినాష్ పులి మాట్లాడుతూ ఈ వేదికను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు మద్దతు కోరారు. ఈ వేదిక ద్వారా ఇప్పటికే ముప్పైకి పైగా నగరాల్లో సేవలు అందుబాటులో ఉండగా, రాబోయే మూడు నెలల్లో వంద నగరాలకు విస్తరించాలనే లక్ష్యాన్ని సంస్థ నిర్దేశించుకుంది. స్థానిక అవసరాల అంచనాకు ప్రత్యేక సాంకేతికత ఈ వేదికలో భాగమైన ‘సిటీ పల్స్’ వ్యవస్థ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. పండుగలు, వాతావరణ పరిస్థితులు, విద్యా కార్యక్రమాలు తదితర అంశాల ఆధారంగా వచ్చే రోజుల్లో అవసరాల పెరుగుదలను ముందుగానే అంచనా వేయగల సామర్థ్యం దీనికి ఉంది. దీని ద్వారా చిన్న వ్యాపారులు తమ వ్యాపార ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేసుకునే వీలుంటుంది.

**చిన్న వ్యాపారులకు తోడ్పాటు :** ఈ వేదికలో వ్యాపారులు తక్షణమే తమ వివరాలను నమోదు చేసుకుని, వినియోగదారులతో నేరుగా అనుసంధానం కావచ్చు. రాయితీలు, కొనుగోలు--అమ్మక ప్రకటనలు, ప్రయాణ భాగస్వామ్యం వంటి అనేక సేవలు అందుబాటులో ఉంటాయి. ఆటో డ్రైవర్లు, గృహ వంట సేవలు, మరమ్మత్తు కార్మికులు, ఉపాధ్యాయులు తదితరులకు ఇది ఉపయుక్తంగా నిలుస్తుంది. విద్యారంగంతో భాగస్వామ్యం వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ విద్యార్థులతో కలిసి సంస్థ పనిచేస్తోంది. విద్యార్థులు సమాచార విశ్లేషణ, యంత్ర మేధస్సు, ప్రచార రంగాల్లో ప్రత్యక్ష అనుభవాన్ని పొందుతున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా యువతకు సాంకేతిక నైపుణ్యాల పెంపు జరుగుతోంది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థుల బృందాన్ని అభినందిస్తూ, సమాజానికి ఉపయోగపడే కొత్త సాంకేతిక ఆవిష్కరణలు చేయాలని ఆకాంక్షించింది.

## భద్రకాళీ దేవస్థానంలో కళ్యాణ బ్రహ్మోత్సవాలు వైభవంగా

# అరవ రోజు అమ్మవారికి వల్లకీ సేవ,శేషవాహన సేవ







**హనుమకొండ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఆరో రోజుకు చేరుకుని వైభవంగా కొనసాగుతున్నాయి. ఉదయం గం.4.00లకు అమ్మవారికి నిత్యాహ్నికం నిర్వహించి, అనంతరం చతుస్థానార్చన చేశారు. ఉదయం వల్లకీ సేవ, సాయంకాలం శేషవాహన సేవ నిర్వహిస్తూ అమ్మవారిని ఊరేగింపుగా తీసుకువచ్చారు. పల్లకిలో సేవించబడుతున్న అమ్మవారిని దర్శించిన వారికి సమస్త భోగాలు లభిస్తాయని, శేషవాహనంపై దర్శనం చేసుకున్న వారికి కుండలినీ శక్తి జాగృతమై సకల సిద్ధులు కలుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు. ఈ సందర్భంగా విద్యారణ్య జయంతిను పురస్కరించుకొని దేవస్థానం ప్రధాన రహదారి కూడలిలోని శ్రీ విద్యారణ్య స్వామి విగ్రహానికి పుష్పమాల సమర్పించి ఉత్సవాలను ప్రారంభించారు. కాకతీయ సామ్రాజ్యం పతనానంతరం సనాతన ధర్మ పునరుద్ధరణకు కృషి చేసిన మహనీయుడు విద్యారణ్య స్వామి అని, ఆయన హరిహర బుక్కరాయల ద్వారా విజయనగర సామ్రాజ్య స్థాపనకు మార్గదర్శకుడిగా నిలిచారని గుర్తు చేశారు. వరంగల్‌కు చెందినవారైన ఆయన వేద విజ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేసి దేశవ్యాప్తంగా ధార్మిక చైతన్యాన్ని కలిగించారని పేర్కొన్నారు. ఈ రోజు బ్రహ్మోత్సవాలకు వరంగల్‌కు చెందిన కమ్మసేవా సంఘం ఉభయదాతలుగా వ్యవహరించింది. సంఘం అధ్యక్షుడు రావిపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ధర్మకర్త నార్ల సుగుణ, డా.పాతూరి విష్ణుప్రియారావు, డా.ఉషబాల తదితరులు పాల్గొన్నారు. పూజల అనంతరం కమ్మసేవా సంఘం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ భక్తుల ప్రశంసలను పొందింది. సాయంకాలం అమ్మవారి శేషవాహన సేవను కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరుపల్లి రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ విషయాలను కార్యనిర్వహణాధికారి/సహాయ కమిషనర్ రామల సునీత వెల్లడించారు.

# ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి ఆత్మహత్య కాదు ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్య







- తెలంగాణలో కార్మికుల ప్రాణాలు ఇలా చవక బారి పోయాయా?
- ఇందుకోసమేనా పోరాడి తెలంగాణ సాధించుకుంది..?
- ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఒక అమాయక ప్రాణం బలైంది. ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రాయపర్తి మండల కేంద్రంలోనీ వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై శుక్రవారం భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించిన – బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు

**రాయపర్తి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య కు నిరసన గా మరియు ఆర్టీసీ కార్మికుల సమ్మె కు మద్దత్తుగా శుక్రవారం రాయపర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, జాతీయ రహదారి మీద ధర్నా నిర్వహించినారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,ఎస్సా ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డ. మరియు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ లిరంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి,రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, మండల పార్టీ నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, పెండ్లి సుధాకర్ రెడ్డి,కంది ప్రభాకర్, చిన్నల ఉప్పలయ్య, ఐత కుమార్, కుంట రాంబాబు,సంకినేని ఎల్లస్వామి, చిలువేరు సాయి గౌడ్, ఎనగందుల యాదగిరి, పాము మనోహర్,జీవన్, ఐత రవి, ఐత జంపి, చందు లక్ష్మన్, భూక్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మైదాన అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం..

**– మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్..**



**పరకాల, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణంలోని వాకర్స్ క్రీడాకారుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ కాలేజి ఆవరణలోని క్రీడా మైదానాన్ని మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ తో కలిసి 22వ వార్డు కౌన్సిలర్ పల్లె దశరథం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, మైదానంలో ఉన్న మొరాన్ని వేరే ప్రాంతానికి తరలించాలని ఇప్పటికే కాంట్రాక్టర్‌కు సూచించినట్లు తెలిపారు. మొరం తొలగించిన అనంతరం క్రీడా మైదానాన్ని సమతలీకరణ చేసి, వాకర్స్ క్రీడాకారులకు అనుకూలంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మైదాన అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొయ్యాడ శ్రీనివాస్, బండి శ్రీధర్, గూడెల్లి సదన్ కుమార్, పాలకుర్తి శ్రీనివాస్, పసుల లావణ్య-రమేష్, బొచ్చు సుభద్ర-సాల్మన్, బెజ్జంకి పూర్ణచారి, వాకర్స్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## పెంబర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**హసన్‌పర్తి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలంలోని పెంబర్తి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ అధ్యక్షత వహించారు. రైతులకు సులభంగా ధాన్యం విక్రయించే అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. సన్న వడ్లకు ప్రోత్సాహక నగదు అందజేస్తూ రైతులకు తోడ్పాటు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతును రాజుగా నిలబెట్టే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి మండల అధికారులు కరుణాకర్‌రెడ్డి, హేమలత, శైలజ, అనురాధ పాల్గొన్నారు. మార్కెట్ ఉపాధ్యక్షుడు తంగళ్లపల్లి తిరుపతి, సీనియర్ నాయకులు తోకల లక్ష్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మదన్‌గౌడ్, మాజీ సర్పంచ్ చిర్ర విజయ్, సర్పంచ్‌ల వేదిక అధ్యక్షుడు చల్ల రాకేష్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జోరుక పూల, కొయ్యడ సునీల్, సౌరం చరణ్, సౌరం సుధాకర్, కొయ్యడ దేవరాజు, రామంచ దయాకర్, కొయ్యడ విజయ్, కొయ్యడ గణేష్ పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి, ఉప సర్పంచ్ కొయ్యడ దీపిక, వార్డు సభ్యులు, గ్రామస్తులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి, బిఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టులు జిల్లాలు దాటించిన పోలీసులు



**నర్సంపేట ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట భారీ బందోబస్తు మధ్య బిఆర్ఎస్, బిజెపి నేతల అరెస్టులు నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ వంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అ ట్టించుకోని మరణించిన శంకర్ మృతదేహంన్ని సం దర్శించి నివాళు లర్పించి వారి అంతిమయాత్రలో పాల్గొనేం దుకు నర్సంపేట పరిధిలోని ముత్తోజిపేట కు చేరుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగు రాకేష్ రెడ్డిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అదే వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు ముత్తూజిపేట గ్రామాన్ని పోలీసులు అష్టదిగ్బంధనం చేశారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతదేహాన్ని చూసేందుకు వస్తున్న కార్మికుల, ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు నర్సంపేట బందుకు పిలుపునిచ్చిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డిని బలవంతంగా ముత్తూజిపేట నుండి అరెస్టు చేసి తీసుకువెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరే కంగా ఆర్టీసీ సంఘాల నాయకులు కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసుల తీరుపై బీజేపీ కార్యకర్తలు ఆర్టీసీ కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అక్రమ అరెస్టులను ఖండించారు.

## ఆర్టీసీ డ్రైవర్ శంకర్ భౌతిక కాయానికి నివాళులర్పించిన కేంద్రమంత్రి బండి సంజయ్



**నర్సంపేట, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట మున్సిపల్టి పరిధిలోని ముత్తూజిపేట గ్రామానికి చేరుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆర్టీసీ డ్రైవర్ కోల శంకర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో ఆర్టీసీ సంఘాల నాయకులు చర్చించి శంకర్ భౌతికాయాన్ని నర్సంపేట ఆర్టీసీ డిపో వద్దకు తీసుకువెళ్లేందుకు అనుమతించాలని ఆయనను కోరారు. కేంద్రమంత్రి జోక్యంతో శంకర్ గౌడ్ భౌతికాయాన్ని నర్సంపేట డిపోకు తరలిస్తున్న బిజెపి నాయకులను ఆర్టీసీ సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. శంకర్ గౌడ్ భౌతిక దేహాన్ని నర్సంపేట ఆర్టీసీ డిపో వద్ద ఉంచి నివాళులర్పించా లన్నది కుటుంబ సభ్యుల కోరిక, ఆర్టీసీలో 22 సంవత్సరాల అనుబంధం ఉన్న డిపో వద్ద శంకర్ మృతదేహాన్ని కడసారి చూసి నివాళులర్పించాలని ఆర్టీసీ కార్మికుల కోరిక అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు.

# హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

– కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ ముప్కాల్ బీఆర్ఎస్ నాయకులు



ముప్కాల్ (ప్రజా జ్యోతి )ఏప్రిల్ 24 కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటు చేసిన పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోకూడదని తెలంగాణ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో న్యాయం గెలిచిందని ముప్కాల్ మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్దం నర్సారెడ్డి శుక్రవారం రోజు ఉదయం విలేకరుల సమయంలో అన్నారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారులి. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామ వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జోషి ఉమ శంకర్, టి.సాయన్న, నిమ్మల నర్సయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ, నవీన్, గద్దల సాయిలు, జక్కుల శ్రీనివాస్, శంకర్ పటేల్, ఒడ్డె పోశెట్టి, భూమన్న, రమేష్, నర్సింగ్ దాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## బోధన్‌లో ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపిన (టీయూసిఐ యూనియన్ నాయకులు






ప్రజాజ్యోతి ఏప్రిల్ 24. నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలో ఆర్టీసీ కార్మికుల కష్టాలు అధికారంలో ఉన్న పదేండ్లు పట్టించుకోని బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా న్యాయం చేయాలని సోయిలేని కాంగ్రెస్ పార్టీ. బి. మల్లేష్, టీ యూ సీ ఐ జిల్లా సహాయ కార్యదర్శి. శుక్రవారం నాడు బోధన్ లో ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు టి యు సి ఐ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతును తెలపడం జరిగింది. ఈ సందర్భంగా టీ యూ సీ ఐ జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కానీ ప్రభుత్వానికి ఆ చిత్తశుద్ధి లేనట్లు కనపడుతుందని అందుకే మంత్రి పొన్నం ప్రభాకర్ గారి లాంటివారు సమ్మెపై ప్రభుత్వం సీరియస్ గా ఉన్నదని, సిబ్బందిని అడ్డుకుంటే పీడీ కింద కేసులు పెడతామని కార్మికులను భయభ్రాంతులకు చేసే ప్రకటనలను చేస్తున్నారని సమ్మెను విచ్ఛిన్నం చేసే కుట్రలు కోరుకుంటున్నారని ఇలాంటి కుట్రలను మానుకొని కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి పరిష్కరించాలని బి మల్లేష్ డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలిపిన మల్లేష్ తో పాటు టి యు సి ఐ బోధన్ డివిజన్ నాయకులు ఎండి ఇర్షాద్, పి.శంకర్, బి. సాయిలు, టీ.లాలు, జి. దేవయ్య,గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## ఉప్లూర్‌లో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు



కమ్మర్‌పల్లి (ప్రజాజ్యో) ఏప్రిల్ 24 : మండలంలోని ఉప్లూర్ గ్రామంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ పాల్గొని మాట్లాడారు. గ్రామ ప్రజలకు పంచాయతీ రాజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ పంచాయతీల పాత్ర కీలకమని, ఈ వ్యవస్థ బలంగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామాభివృద్ధి అనేది కేవలం ప్రజా ప్రతినిధులతోనే సాధ్యం కాదని, ప్రజలందరూ బాధ్యతగా కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తక్కురి శేఖర్, పంచాయతీ కార్యదర్శి నవీన్ గౌడ్, వార్డు సభ్యులు అజయ్, అనిల్, సంతోష్, సురేష్, సాదుల్లా, అంజిత్, సతీష్‌తో పాటు వీఓఏలు, అంగన్‌వాడీ మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 24. (ప్రజాజ్యోతి) శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశం మందిరం లో నూతన మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని మాట్లాడుతూ అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, 252 జి ఓ ను ననుసరించి నియమ నిబంధనలు తప్పకుండ పాటించాలని అన్నారు.మీడియా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సరిగ్గా చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించి మీడియా వ్యవస్థ పై ప్రజల నమ్మకాన్ని పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో సభ్యులు తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు.మీడియా రంగంలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకొని అక్రిడిటేషన్ ప్రమాణాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ విక్టర్, డిపి లఆర్ఓ తిరుమల, కమిటీ సభ్యులుగా వి.రజనీకాంత్, మంత్రి ఆంజనేయులు, వుక్కల్కర్ రాజేందర్‌నాథ్, వేణుగోపాల చారి, సయ్యద్ కౌసర్ అలీ, వి.శశిధర్, షేక్ మొయినుద్దీన్, బొక్కల వేణు, గంట చంద్ర శేఖర్, మహమ్మద్ ఆబిద్ , తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

– ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి

– కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి






కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 24. (ప్రజాజ్యోతి) కామారెడ్డి పట్టణం లోని రాజరెడ్డి గార్డెన్స్ లో కామారెడ్డి నియోజకవర్గం పరిధిలోని మండల, గ్రామ, పోలింగ్ బూత్ అధ్యక్షులు కార్యదర్శుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీ ని బలోపేతం చేయాలని పార్టీ బలోపేతం అయినప్పుడే అన్ని ఎన్నికల్లో గెలవగలం అని అన్నారు. రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలనీ, ఈ ఎన్నికల్లో అందరు పోటీ చేసి గెలిచి కార్యకర్తలు నాయకులుగా అయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ రెండున్నర ఏళ్లలో అవినీతి లేని కామారెడ్డి కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నాని అందు కోసం భవిష్యత్తులో ఉద్యమాలు చేయటానికి అయినా తాను సిద్దమే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ హామీల అమలుకై ఉద్యమం చేయటానికి కూడా అందరు సిద్ధంగా ఉండాలని అన్నారు.

# బాల్కొండకు చేరిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి






ప్రజాజ్యోతి, బాల్కొండ:నిజామాబాదు జిల్లా పూర్వ అల్లకొండా నేటి బాల్కొండ కు చేరిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి విగ్రహం దాదాపు 500 సంవత్సరాలనుండి కరీంనగర్ లో అమ్మ వారికి "అగ్గి నిప్పుకల మీద " నియమ నిష్టలతో నైవేద్యాన్ని చేసి అమ్మ వారికి నైవేద్యం సమర్పించిన అనంతరమే వాళ్ళ ఇంట్లో భోజనాలు ముగిస్తామని కుల గురువు శ్రీనివాస్ తెలిపారు.

**"అలకొండ పురి రమ్య నగై:**

నవబి రావృతా ! తత్రేషా తు మహాదేవి "శ్రీ కన్యకా పరమేశ్వరి ప్రతి ష్ఠితా : !! (తొమ్మిది ఏతైనా నల్ల రాళ్ల కొండల చేత చుట్టబడి ఉన్న అందమైన అల్లకుండ, వల్లకొండ, ఏ బాల్కొండ అనే గ్రామంలో మహా శక్తి అయిన " శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి.

**బాల్కొండలోని ఆలయ స్థల పురాణం**

బాల్కొండ లో 500 సంవత్సర కాల క్రితం కొలువై ఉన్న అతి పురాతన మైన " నగరిశ్వరి దేవి" గ ప్రసిద్ధి.ఈ విగ్రహన్ని మా పూర్వికుల గురువుల వద్ద కరీంనగర్ లో నిత్య నైవేద్య పూజలు అందుకుంటు సంవత్సరశీ లో ఒకసారి "శ్రీ కన్యకా పరమేశ్వరి జయంతి" కంటే మూడు రోజుల ముందె పంచ లోహ విగ్రహాన్ని బాల్కొండ ప్రాంత భక్తుల సౌకర్యార్థం ఈ నెల 29 వరకు ఉంచుతారని శ్రీనివాస్ తెలిపారు.

**ఈ క్షేత్రానికి ఏలా చేరుకోవాలి**

నిజామాబాద్ జిల్లా బాల్కొండలో కొలువై ఉన్న శ్రీ నామిషంభ దేవి హైదరాబాద్ పట్టణానికి 200 కిలోమీటర్ దూరంలో హైదరా బాద్ – నాగపూర్ జాతీయ రహదారి పై బాల్కొండ ఉంది.అతి సమీ పంలో ఆసియ ఖండం లో నే వెడల్పు అయినా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ 8 కి.మీ. దూరంలో కలదు.పవిత్ర శక్తి పీఠాలలో ఉత్తమ మైన శక్తి స్వరూపిణి అయిన శ్రీ నిమిషంబ దేవి అమ్మ వారిని దర్శించుకుని జీవన ముక్తి పోదాలని అసిసద్దామా ..మరి శ్రీ కన్యకా పరమేశ్వరి ఉద్భవ కథ వాసవి దేవి 11వ శతాబ్దంలో పెనుగొండ పట్టణాన్ని కుసుమశ్రేష్ఠి అనే రాజు పాలించే వాడు. ఆయన భార్య కుసు మాంబ. వారికి చాలా కాలం సంతానం కలగలేదు. శివుని గురించి తపస్సు చేయగా, వారికి ఒక కవలలు పుట్టారు. అబ్బాయికి విరూపాక్షుడు, అమ్మాయికి వాసవి అని పేరు పెట్టారు.రాజు కోరిక అప్పటి చాళుక్య చక్రవర్తి విష్ణువర్ధనుడు వాసవి అందం గురించి విని ఆమెను వివాహం చేసుకోవాలని కోరాడు. కానీ ఆయనకు అప్పటికే భార్యలు ఉన్నారు, వయసులో చాలా పెద్దవాడు.ధర్మం కోసం త్యాగం కుసుమశ్రేష్ఠి తన కులపెద్దలతో సమావేశమై నిర్ణయం తీసుకు న్నాడు. బలవంతపు వివాహం ధర్మం కాదు, కన్యను ఇవ్వకపోతే రాజు యుద్ధం చేస్తాడు. రెండు వైపులా నష్టమే. అందుకే వాసవి స్వయంగా ఒక నిర్ణయం తీసుకుంది.

**అగ్నిప్రవేశం**

వాసవి దేవి తన శీలాన్ని, ధర్మాన్ని కాపాడుకోవడం కోసం 102 గోత్రాలకు చెందిన వారితో కలిసి అగ్నికుండంలో ప్రవే శించింది. అగ్నిలో దూక ముందు "నన్ను నమ్ముకున్న వారిని నేను కాపాడుతాను" అని మాట ఇచ్చింది. అప్పుడే ఆమె "శ్రీ కన్యకా పరమేశ్వరి"గా అవతరించింది.పరమేశ్వరి స్వరూపం అగ్నిప్రవేశం తర్వాత ఆమె జ్యోతి స్వరూపంగా దర్శనమిచ్చి, ఆర్యవైశ్యులను కాపాడతానని వరమిచ్చింది. అందుకే ఆమెను కులదేవతగా కొలుస్తారు ఆమెకు పెళ్లి జరగలేదు, కన్యగానే ఉండిపోయింది.ఈ రోజు కూడా వైశ్యులు ప్రతి శుభకార్యంలో ముందుగా కన్యకా పరమేశ్వరిని పూజిస్తారు. మాఘ శుద్ధ విదియను "వాసవీ జయంతి"గా, ఆత్మార్పణ దినాన్ని "ఆత్మార్పణ దినోత్సవం"గా జరుపుకుంటారు.ఇది ఇలా ఉండగా ఇదే రోజున హిందూ దేశ వ్యాప్తంగా ఉన్న శ్రీ సోమ / సూర్య క్షత్రియుల కుల దేవతగ పిలువ బడే శ్రీ నిమిషంబ దేవి జన్మ దినంగా జరువు కుంటా మని అల్లకొండా (బాల్కొండ) ఆలయ సేవకులు బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు తెలిపారు.

**అన్ని దేవతలకు మూలం పార్వతి దేవి**

సృష్టికి మూలం శ్రీ శక్తి పార్వతి దేవి శివుణ్ణి ఉద్దేశించి నాథ నాదొక కోరిక " సర్వ జనుల అందరికి ఒక రోజు భోజనాలు పెట్టాలని ఉందని ఇందుకు మీ సహకారం కావాలని పార్వతి దేవి శివుణ్ణి కోరిగా" ఒక రోజు సర్వ జనుల అందరిని భోజనాలకై రమ్మని ఆదేశించిగా ముందుగా వైష్యులు భోజనాలకు వెళ్లారట అందుకే ఆ దేవి వైష్యుల్ని సిరి సంపదలతో ఉండాలని దీవించిందట,ఇలా అందరూ భోజనాలు అయి పోయాయి వంట పాత్రాలు కడుగుతున్న సమయంలో శ్రీ సోమ / సూర్య క్షత్రియుల హడావిడిగా భోజనాలకు రావడంతో పార్వతి దేవి ఆచార్య పోయి వండిన వంట పాత్రల్లో ఉన్న "మాడు బిచ్చలు" కూరగాయల వంట పాత్రల్లో ఉన్న "మసాలా నూనె పదార్థాలు" లను పార్వతి దేవి చూసి శ్రీ సోమ / సూర్య క్షత్రియులారా మీరు ధన్యులు వీటినే భూజించండి ఈ " మాడు బైచ్చలే " మీ శరీరానికి బలం మీకు ఎలాంటి జబ్బులు రాకుండా ఉంటారని, పైగా తెలివి జ్ఞానముతో అన్ని రంగాల్లో ఆరి తేరి ప్రవీనులు అవుతారని ఆశీర్వదం ఇచ్చిందట.అందుకే నాడు హిందూ దేశంలో శ్రీ సోమ / సూర్య క్షత్రియులు ప్రణాలకు లెక్క చేయకుండా పూర్వ రాజుల వద్ద శిఫాయిలుగా చేరి యుద్ధల్లో నిష్ణర్థులై పోయారు.కొందరు పెయింటింగ్, (అజంతా ఎల్లోరా, చెశీద్రపూర్ మహంకాళి ఆలయం లో నాటి పెయింటింగ్స్ అన్ని మా వాళ్ళే వేశారు)ఈ రోజు వరకు నిర్మల్ పెయింటింగ్స్ ప్రపంచం వ్యాప్తంగా గుర్తింపు ఉంది. నేటికీ సోమ / సూర్య క్షత్రియులు హిందూ దేశంలో ఎక్కడ ఉన్న దైర్యం తో ముందుకు వెళ్తారే కానీ వెనక అడుగు వేసే ప్రశక్తి లేదు. ఇదీ పార్వతి దేవి ఇచ్చిన వరంగ సోమ / సూర్య క్షత్రియులు భావిస్తారు.

## వృద్ధాశ్రమాయమని సందర్శించిన డాక్టర్ డిఎంహెచ్ఓ







ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) ఏప్రిల్. 24 డిచ్పల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో గల వృద్ధాశ్రమమును జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి ఆదేశానుసారము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ సందర్శించారు. వృద్ధాశ్రమంలోని ప్రతి ఒక్క వృద్ధులను పలకరించి మాట్లాడుతూ వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు మెనూ ప్రకారమే వంటలు చేయాలని ఆదేశించారు తీవ్ర ఎండల దృశ్య వారికి కూలర్ సదుపాయం కల్పించాలని తెలిపారు. వారికి అందిస్తున్న పరిశుభ్రమైన నీటిని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్వాయి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరము అవగాహన సదస్సు నిర్వహించారు.ప్రతి ఒక్కరికి ఉచిత రక్త పరీక్షలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఉదయము వ్యాయామం చేయడం వల్ల మానసిక శారీరక ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని సూచించారు. వృద్ధులు ఒకరికొకరు మాట్లాడుకుని చిన్న చిన్న ఆటలు ఆడేలా చూడాలని తెలిపారు. చేతులు కడుక్కునే విధానాన్ని జిల్లా అసంక్రమిత వ్యాధుల ప్రాజెక్టు అధికారి డాక్టర్ వెంకన్న వివరించారు. పౌష్టికాహార ప్రాధాన్యతను జిల్లా ఉపవైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సికిందర్ నాయక్ వివరించారు. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న వారికి పాలీయేటివ్ కేర్ నిపుణులు డాక్టర్ చైతన్య వ్యాయామం చేయు విధానాన్ని తెలిపారు. వృద్ధాప్య దశలో మానసిక సమస్యలు అధికంగా ఉంటాయని వాటిని అధిగమించాలంటే ఒకరికొకరు మాట్లాడుతూ సంతోషంగా శేషజీవితాన్ని గడపాలని జిల్లా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ వివరించారు. వృద్ధులందరికీ కంటి వైద్య నిపుణులు డాక్టర్ స్నేహ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. దంత వైద్య నిపుణులు డాక్టర్ ఫణీంద్ర ఆధ్వర్యంలో దంత సమస్యలపై అవగాహన కల్పించడం జరిగింది. ప్రతిరోజు సాయంత్రం దంత దావనం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ షారోన్ షైనీ క్రిష్టి నా, ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్, నాగరాజ్, అసంక్రమిత వ్యాధుల జిల్లా కోఆర్డినేటర్ వెంకటేష్, ఆరోగ్య పర్యవేక్షకులు రాజేందర్,దేవపాలా, అక్బర్ అలీ, ఎం.హెల్.హెచ్.పి. రేణుక,సుచరిత ఆరోగ్య కార్యకర్తలు వై.సుజాత, స్వర్ణ, వెంకటరెడ్డి ఆనంద్, వృద్ధాశ్రమం కోఆర్డినేటర్ నవీన్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



బీబీపేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 24 బీబీపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్యకుల దేవత శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి (మాఘ శుద్ధ దశమి) రోజును తెలంగాణ ప్రభుత్వ అధికారిక పండుగగా గుర్తించినందుకు మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఆర్యవైశ్య కులానికి కార్పొరేషన్ కేటాయించి దానికి చైర్మన్ గా శ్రీమతి కాల్వ సుజాత ను నియమించినందుకు గాను బీబీపేట ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ సభ్యులందరీ సమక్షంలో శుక్రవారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బీబీపేట గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయినాథ్, అధ్యక్షుడు పబ్బ యాదగిరి, వాసవి క్లబ్ అధ్యక్షుడు మురికి శ్రీనివాస్, కామారెడ్డి డివిజన్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బాసెట్టి నాగేశ్వర్, మండల ఆర్యవైశ్య ప్రధాన కార్యదర్శి దుద్దెల విశ్వ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుతారి రమేష్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూమ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ చందుపట్ల ప్రశాంత్ మరియు ఆర్య వైశ్య సంఘ సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## బోధన్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ ఈల ఇలా త్రిపాటి





ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 24. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో ప్రతిపాదిత యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా బోధన్ సబ్-కలెక్టర్ గారు, సంబంధిత అధికారులు కూడా పాల్గొన్నారు.పరిశీలన సమయంలో స్థలాన్ని శుభ్రపరిచి, సక్రమంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ గారు ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణ పనులు వేగవంతంగా ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఈ నెల 29-04-2026న బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రాంతంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యా సదుపాయాలు అందుబాటులోకి రావనున్నాయి.

## చిన్న వయసులోనే కుటుంబ బాధ్యతలు మోస్తూ కుటుంబానికి దూరమైన రాహుల్

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) ఏప్రిల్. 24 ఇందల్వాయి మండల






కేంద్రంలోని గంగారం తాండ గ్రామపంచాయతీ. పరిధిలో ప్రమాదం చోటుచేసుకుంది. జరుపుల రాహుల్(18) సంవత్సరాలు చిన్నవయసులోనే కుటుంబ బాధ్యతలు మోస్తూ అందరి మన్నాలను పొందిన రాహుల్ తండ్రి పరుశురాం నాయక్ డిచ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మిషన్ భగీరథ పైపులకు గుద్దుకొని తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే స్పందించి రాములు ఆసుపత్రికి అందించారు ఘటన సమయంలో అతను కుల ఊపిరితో ఉన్నట్టుగా ప్రత్యక్ష సాక్షులు తెలిపారు వైద్యులు అతన్ని పరిస్థితి పరిశీలించి చికిత్స అందించేంత లోపే అతని మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేయక పట్టాయి ప్రమాదానికి గల కారణాలపై విచారణ కొనసాగుతుంది.

# ప్రజాపాలనలో పేదల సంక్షేమమే లక్ష్యం

– నిరుపేదల సొంతింటి కళ నెరవేరిన వేల

– జిల్లాలో ఇప్పటివరకు 650 ఇండ్లు గృహప్రవేశాలు – జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్







**మెదక్ ( ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 24 :** నిరుపేదల సొంత ఇంటి కళను నెరవేర్చడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకొచ్చిందని మెదక్ కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. మెదక్ మండలం శివాయపల్లి గ్రామంలో శుక్రవారం పండుగ వాతావరణంలో లబ్ధిదారుల ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో కలెక్టర్. పాల్గొన్నారు. ఇందిరమ్మ గృహాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల సంక్షేమ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు జరుగుతున్నాయని ఈ కార్యక్రమంలో భాగంగా శివాయపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు తోట లక్ష్మి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పక్కాగా పారదర్శకంగా జరుగుతుందన్నారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారికి మొదటి ప్రాధాన్యతగా గుర్తించి వారికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మల నిర్మాణం కోసం ప్రభుత్వం విడుతల వారీగా నిధులు విడుదల చేస్తున్నారు. ఒక్కో గృహ నిర్మాణానికి ఐదు లక్షలు అందించడం జరుగుతుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 750 ఇందిరమ్మ ఇండ్లు పూర్తయ్యాయని, మిగిలిన వారు కూడా త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 650 ఇండ్లు గృహప్రవేశాలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, హౌసింగ్ పీడీ మాణిక్యం, సర్పంచ్ ,అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి

# ప్రభుత్వం అధికారిక జయంతి వేడుకలు

– ఆర్యవైశ్యులకి దక్కిన గౌరవం – అందరివాడు రేవంత్ రెడ్డి

– ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కౌడ శ్రీనివాస్ గుప్తా



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్24** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర సర్కారు అధికారికంగా చేయాలని నిర్ణయంతో రాష్ట్ర ఆర్యవైశ్యులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల వాడని మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు కౌడ శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఆర్యవైశ్యుల కుల దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్వహించడంపై కౌడిపల్లి ఆర్యవైశ్య సంఘం హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కౌడిపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కౌడ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ప్రభుత్వ నిర్యంపై ఆర్యవైశ్య సంఘం హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇది యావత్ ఆర్యవైశ్యులకు ఆత్మగౌరవం పెంపొందిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు ప్రాధాన్యతరిస్తున్నాడని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధి ద్వారా

# ఉపాధి అవకాశాలు పెంపొందించాలి

– జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్ధిపేట,ఏప్రిల్ 24 ,(ప్రజాజ్యోతి):** ప్రతి ఒక్క విద్యార్థి తమలోని నైపుణ్యాలను గుర్తించి, విద్యా మరియు ఎంచుకున్న రంగంలో ఉపాధి అవకాశాలను సాధించి ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల విద్యార్థుల కోసం జిల్లా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి పథకాలపై ఒక రోజు శిక్షణ తరగతులను కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల్లో యువత కోసం ప్రత్యేకంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. జిల్లాలోని బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ సంక్షేమ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు ఈ అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకుని, 10వ తరగతి తర్వాత ఎలాంటి కోర్సులు ఎంచుకోవాలి, త్వరగా ఉపాధి పొందేందుకు ఏ నైపుణ్యాలు అవసరమో పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సిద్ధిపేట, కుకునూరుపల్లి, దుబ్బాక ప్రాంతాల్లోని ఐటీఐల్లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభించి కొత్త కోర్సులను ప్రవేశపెట్టిందని తెలిపారు. హుస్నాబాద్‌లో కొత్త ఐటీఐ కేంద్రానికి కూడా మంజూరు లభించిందని, వచ్చే విద్యాసంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో చేరడం ద్వారా తక్కువ సమయంలోనే మంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చని, ఇంజనీరింగ్‌తో పోలిస్తే కూడా కొన్ని రంగాల్లో ఎక్కువ అవకాశాలు అందుబాటులో ఉంటాయన్నారు. పదవ తరగతి తర్వాత కేవలం ఇంటర్, డిగ్రీలకే పరిమితం కాకుండా నైపుణ్యాధారిత కోర్సుల వైపు దృష్టి పెట్టాలని, ఇవి త్వరగా ఉపాధి పొందేందుకు సహాయపడతాయని అన్నారు. అలాగే, టెక్నికల్ స్కిల్స్ నేర్చుకుని పట్టణాల్లో వివిధ కోర్సులు పూర్తి చేసి ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిఎం ఇండస్ట్రీస్ గణేష్ రామ్, డిడబ్ల్యుఓ శారద, డిబిసిడిఓ సయ్యద్ రఫీ, డిఎస్సీడిఓ హమీద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి విజయ్ భార్గవ్, ఇర్కోడ్ ఐటీఐ ప్రిన్సిపల్ రామానుజ, అదనపు డిఆర్డీఓ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తాం



**సిద్ధిపేట రూరల్ ,ఏప్రిల్ 24 ,(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తోందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ తెలిపారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకేపీ కేంద్రాల్లో రైతులకు అవసరమైన నీడ, తాగునీటి సౌకర్యాలు కల్పించడంతో పాటు తేమ శాతం సరైన స్థాయికి చేరిన వెంటనే వడ్లను పారదర్శకంగా కొనుగోలు చేయాలని సూచించారు. గన్ని బ్యాగులు, తేమ కొలిచే పరికరాలు, తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని, వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా తార్పాలిన్ షీట్స్ సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుర్రం అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ దేవి, ఉప సర్పంచ్ సుమన్, గ్రామ శాఖ అధ్యక్షులు దుబ్బ దుర్గయ్య, ఎండీ రాజ్ మహమ్మద్, పోతుగంటి శ్రీకాంత్, ఏఈఓ రాజు, దాస అంజన్న, అల్ల శ్రీనివాస్ రెడ్డి, పంతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అణచివేతపై ఆగ్రహధ్వజం

# సర్కారు మొండితనానికి బలిదానం!

– డ్రైవర్ శంకర్ గౌడ్ మృతితో రగిలిన ఆర్టీసీ.. నర్సాపూర్‌లో కదం తొక్కిన కార్మిక లోకం

– కాళ్లవేళ్లా పడినా కరగని హృదయాలు.. పోలీసుల పహారాలో ప్రజాస్వామ్యం?







**నర్సాపూర్, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి)** న్యాయమైన హక్కుల కోసం ఆర్టీసీ కార్మికులు చేస్తున్న పోరాటం ఇప్పుడు రాష్ట్రవ్యాప్త ప్రజా సంగ్రామంగా మారింది. తమ పొట్ట కొట్టొద్దని, జీవితాలను రోడ్డున పడేయొద్దని కన్నీటితో మొరపెట్టుకున్నా వినని సర్కారు మొండివైఖరి.. ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ మరణం కార్మికుల గుండెల్లో అగ్గిని రాజేసింది. ఈ క్రమంలో నర్సాపూర్ కేంద్రంగా ప్రభుత్వ నిర్బంధం పరాకాష్టకు చేరింది.

**కన్నీటి పర్యంతం.. హృదయ విదారకం**

నర్సాపూర్ బస్టాండ్ వద్ద చోటుచేసుకున్న దృశ్యాలు రాతి గుండెలను సైతం కరిగించాయి. అధికారుల ఒత్తిడితో విధుల్లోకి వచ్చిన తాత్కాలిక డ్రైవర్లు, కండక్టర్ల కాళ్లవేళ్లా పడి కార్మికులు కన్నీటితో వేడుకోవడం స్థానికులను కలచివేసింది. "అన్నా.. మా పొట్టలు కొట్టవద్దు.. మా జీవితాలను ఆగం చేయకండి" అని కాళ్లు పట్టుకుని ప్రార్థిస్తున్నా, ప్రభుత్వం మాత్రం తన మొండివైఖరిని వీడకపోవడం గమనార్హం. తోటి కార్మికుడు శంకర్ గౌడ్ బలైన వేళ, ప్రభుత్వం ఇలా అణచివేతకు దిగడంపై కార్మిక లోకం కన్నెర్ర చేస్తోంది.

**నర్సాపూర్ దిగ్బంధం.. కదం తొక్కిన జేఏసీ**

అమరుడైన శంకర్ గౌడ్ త్యాగానికి నిరసనగా శుక్రవారం నర్సాపూర్ డిపో జేఏసీ చైర్మన్ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కార్మికులు ఉప్పెనలా కదిలారు. పట్టణంలోని చిల్డ్రన్స్ పార్క్ నుండి బస్టాండ్ వరకు సాగిన ఈ ప్రదర్శనలో కార్మికుల ఆక్రందనలు అంబరాన్నంటాయి. ఈ పోరాటానికి భాజపా జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, నాయకులు రాజేందర్, నిలి నాగేష్ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. శంకర్ గౌడ్ చిత్రపటానికి నివాళు లర్పించిన నాయకులు, కార్మికుల ప్రాణాలతో ప్రభుత్వం ఆటలాడటం ఇకనైనా మానుకోవాలని హెచ్చరించారు.

**ఖైదీల బస్సులు.. తల్లడిల్లుతున్న ప్రయాణికులు**

కార్మికుల సమ్మెను భగ్నం చేసేందుకు ప్రభుత్వం కుయుక్తులు పన్నుతోంది. బస్సుకు ఒక కానిస్టేబుల్‌ను కాపలా పెట్టి, పోలీసుల నీడలో బలవంతంగా బస్సులను రోడ్డుపైకి తీసుకురావాలని ప్రయత్నిస్తోంది. ప్రభుత్వం కార్మికులపై ఉక్కుపాదం మోపుతూ పోలీసుల పహారాలో బస్సులు నడపాలని చూస్తోంది. తెల్లవారుజాము నుంచే డిపోల వద్ద పహారా కాస్తున్న కార్మికులు, ఒక్క చక్రాన్ని కూడా కదలనివ్వడం లేదు.

**చర్చలతోనే పరిష్కారం: జేఏసీ**

ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ వెంకటేష్ గౌడ్, కన్వీనర్ అష్రత్ మహమ్మద్, ఏడీసీ రాంప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించకపోతే, ఈ నిరసన జ్వాలలు సర్కారును దహించడం ఖాయమని హెచ్చరించారు. ప్రజా రవాణా వ్యవస్థను కాపాడుకోవాలన్న కార్మికుల ఆవేదనను వినకుండా, ప్రభుత్వం కేవలం పంతానికి పోవడం వల్ల రాష్ట్రంలో అరాచక పరిస్థితులు నెలకొన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కండక్టర్లు శివకుమార్, గోపాల్, నాగమణి, శ్రీలత, రాజేశ్వరి, రాధిక, దుర్గాప్రసాద్, పద్మావతి తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతి బాధాకరం

– మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి – ఆర్టీసీ కార్మికులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది



**మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 24 :** ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆత్మహత్యకు పాల్పడటం అత్యంత బాధాకరమని పేర్కొంటూ,మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశా రు. ఈ దుర్ఘటన వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, న్యాయమైన హక్కుల కోసం వారు చేస్తున్న పోరాటం సమంజసమని, అయితే ఆ పోరాటంలో ప్రాణాలను కోల్పోవడం సరైంది కాదని స్పష్టం చేశారు. "పోరాటం చేయాలి… గెలవాలి… కానీ బతికి ఉండాలి. ఒక వ్యక్తి తీసుకునే తప్పుడు నిర్ణయం మొత్తం కుటుంబాన్ని చీకటిలోకి నెడుతుంది. మీరే మీ కుటుంబానికి ధైర్యం, మీరే వారి బలం" అని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులారా ధైర్యంగా ఉండాలని, ఎలాంటి ఆత్మహత్యల వంటి అతి నిర్ణయాలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. సమస్యలు ఎంత పెద్దవైనా, వాటికి పరిష్కారం ప్రాణాలు తీసుకోవడం కాదని, ధైర్యంగా నిలబడి పోరాడితేనే న్యాయం సాధ్యమవుతుందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి,తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. "ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కావు. అవి కుటుంబానికి మరింత బాధను మిగుల్చే నిర్ణయాలు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి. కలిసి పోరాడుదాం… న్యాయమైన హక్కులను సాధించుకుందాం. కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుంది" అని పునరుద్ఘాటించారు. శంకర్ గౌడ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు.

# రైతుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

– రెండవ విడత రైతు భరోసా రైతుల ఖాతాలో జమ

– చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం – స్థానిక సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్





**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 24** రైతుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రెండో విడత రైతు భరోసా రైతులు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని స్థానిక సర్పంచ్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ అన్నారు శుక్రవారం మెదక్ జిల్లా కౌడిపల్లి, దేవులపల్లి మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ మాత ఆలయం వద్ద పిఏసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందన్నారు .గత ప్రభుత్వ హయాంలో రైతులకు లారీలు రాక అమాలి కొరతతో ఇబ్బందులు గురయ్యేది కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రైతులకు చిన్నపాటి కష్టం కూడా లేకుండా చూస్తుందన్నారు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. సన్నరకం ధాన్యానికి 500 బోనస్ రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ఆర్థిక అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున గౌడ్, వార్డు సభ్యులు, దేవేందర్, మక్బుల్, ప్రశాంత్, లక్ష్మీ శరత్ కుమార్ , మురళి నాయక్, మాధవి మహేష్ , సెంటర్ ఇన్చార్జ్ ఓబలాషి రూప, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కౌడ శ్రీనివాస్ గుప్తా సొసైటీ సీఈవో దుర్గా గౌడ్ సిబ్బంది సుధాకర్, విష్ణు, కిషన్, నాయకులు మాటూరి శాఖయ్య ,పుండరీకం గౌడ్, శివరాజ్ వెంకటేశం గౌడ్, కౌడిపల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు చంద్రం కిషోర్ గౌడ్ , రాగుల భూమయ్య పటేల్ , నాడ్ల వెంకటేష్ గుప్తా ,కుర్మా లక్ష్మణ్, తిరుమలేష్,రైతుల తదితరులు పాల్గొన్నారు

# రాయిలాపూర్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 24,** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం పరిధిలోని రైయి లాపూర్ గ్రామంలో శుక్రవారం నాడు అంగన్వాడి కేంద్రంలో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకి తో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమాధికారి హేమ భార్గవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలతో వాళ్లు నేర్చుకున్న కృత్యాలను ప్రదర్శించడం జరిగిందని అన్నారు. పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా అసెస్మెంట్ కార్డు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ తోపాటు సూపర్వైజర్ సుజాత, గ్రామ సర్పంచ్ కుర్మ స్వప్న షేకులు, ఉపసర్పంచ్ సంతోష్ వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, కవిత, గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నంగునూరు మండల

# విద్యాధికారిగా శ్రీనివాస్ రెడ్డి

**నంగునూరు, ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి):-** నంగునూరు మండల విద్యాధికారిగా పి.శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం మండల వనరుల కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంఈవో విధులు నిర్వహించిన తగిరెడ్డి దేశిరెడ్డి సెలవుపై అమెరికా పర్యటనకు వెళ్లారు. దీంతో కొండపాక మండల విద్యాధికారి పి.శ్రీనివాస రెడ్డికి నంగునూరు మండల విద్యాధికారిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా విద్యాధికారి ఎల్లెంకి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పి.శ్రీనివాస రెడ్డి శుక్రవారం నంగునూరుకు వచ్చి మండల వనరుల కేంద్రంలో ఎంఈవో గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది ఎంఐఎస్ కోఆర్డినేటర్ రజిత, సీసీఓ మధుసూదన్, సీఆర్పీలు దాసరి పెంటయ్య, మోహన్ బాబు, రేణుక ఉపాధ్యాయ సంఘాల నేతలు ఎర్ర పార్థ సారథి, కత్తుల రాంరెడ్డి, గడీల శ్రీకాంత్, అనుముల వీరేశం, పులగూర్ల రాజేశ్వర్ రెడ్డి బిక్షపతి, చంద్రం, నాగయ్య, మండల ఉపాధ్యాయులు నూతనంగా అదనపు బాధ్యతలు చేపట్టిన ఎం ఈ వో శ్రీనివాస రెడ్డిని సన్మానించారు.



## మే డే 2026 అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా సహాయ కార్మిక కమిషనర్ బి.వాల్య**



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో కార్మిక శాఖ ద్వారా మే డే వేడుకలు--2026ను పురస్కరించుకుని ప్రతిభావంతులైన అధికారులు, పరిశ్రమలు, ప్రత్యేక వర్గాలకు అవార్డులు ప్రదానం చేయనున్నట్లు సహాయ కార్మిక కమిషనర్ బి. వాల్య తెలిపారు. ఈ అవార్డుల కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా స్థాయిలో మే 1న జరిగే వేడుకల్లో భాగంగా మూడు విభాగాల్లో అవార్డులు ఇవ్వనున్నారు. శాఖాధికారుల విభాగంలో ఉత్తమ ఇండస్ట్రియల్ మెడికల్ సర్వీసెస్ (ఐ ఎం ఎస్) వైద్యుడు, ఉత్తమ ప్రిన్సిపాల్,ఇన్‌స్ట్రక్టర్ (ఏ టి సి) ఎంపిక చేయబడతారు. పరిశ్రమ విభాగంలో భద్రతా ప్రమాణాలు, చట్టపరమైన అనుసరణ, కార్మిక సంక్షేమం, ప్రమాదాల నియంత్రణలో మెరుగైన పనితీరు కనబరిచిన సంస్థలకు ఉత్తమ సురక్షిత ఫ్యాక్టరీ అవార్డు అందజేయబడుతుంది. ప్రత్యేక విభాగంలో రక్షించబడిన బాల కార్మికులు లేదా బంధిత కార్మికులు ప్రస్తుతం విద్యను కొనసాగిస్తున్న వారిని ప్రోత్సహించనున్నారు. దరఖాస్తులను ఏప్రిల్ 18 నుంచి 27 వరకు స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. అందిన దరఖాస్తులను జిల్లా స్థాయి కమిటీ పరిశీలించి, పనితీరు, కొలిచే ఫలితాలు, ఆవిష్కరణలు, కార్మిక సంక్షేమం భద్రతలో చేసిన కృషి ఆధారంగా విజేతలను ఎంపిక చేస్తారు. అర్హులైన అధికారులు, పరిశ్రమలు సంబంధిత వర్గాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కార్మిక శాఖ విజ్ఞప్తి చేసింది. మరిన్ని వివరాలు, దరఖాస్తు నమూనాల కోసం సంబంధిత కార్మిక శాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని సూచించారు.

## పని మనకెంత చేస్తుందో మనం పనికెంత చేస్తున్నామన్నదే అసలు సత్యం

- ప్రతి ఉద్యోగంలో దాగి ఉన్న ఎదుగుదల గుర్తించినవారికే విజయపు పంట

**నాగారం, ఏప్రిల్24,(ప్రజాజ్యోతి) :** మన జీవితంలో ఉద్యోగం అనేది కేవలం జీవనోపాధి కోసం చేసే సాధనం మాత్రమే కాదు, అది మన వ్యక్తిత్వాన్ని మలచే ఒక సాధనశాల యొక్క ఎదుగుదల. చాలామంది ఉద్యోగాన్ని రోజువారీ బాధ్యతగా పునరావృతమైన పనిగా భావిస్తారు. కానీ అదే పనిని ఒక అవకాశంగా చూసే దృష్టి కలిగినవారు మాత్రం జీవితంలో ముందుకు దూసుకెళ్తారు. మీ పని మీ కోసం మీరు చేసేంతకంటే ఎక్కువ చేయదు అనే భావం లోతుగా ఆలోచిస్తే మన ఎదుగుదల పూర్తిగా మన దృష్టి మన శ్రమ, మన అభిరుచులపై ఆధారపడిఉందనిఅర్థమవుతుంది ప్రతి ఉద్యోగం ఎంత సాధారణంగా కనిపించినా దాని లోపల వ్యక్తిగత అభివృద్ధికి ఎన్నో మార్గాలు దాగి ఉంటాయి. ఒక పనిని కేవలం పూర్తి చేయడం కాకుండా దానిలో నేర్చుకోవాల్సింది ఏమిటి? మెరుగుపరచాల్సింది ఏమిటి?అనే దానిపై దృష్టి పెట్టినప్పుడు అదే పని మనకు ఒక గురువుగా మారుతుంది. నేటి ప్రపంచం వేగంగా మారుతోంది సాంకేతికతలు కొత్తగా వస్తున్నాయి, మార్కెట్ పరిస్థితులు మారుతున్నాయి, సంస్థల అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మనం కూడా మారాల్సిందే. లేకపోతే మనం నిలిచిపోలేము వెనుకబడిపోతున్నామనే వాస్తవాన్ని అంగీకరించాలి. ప్రతిరోజూ మనకు మనమే ఒక సవాలు విసురుకోవాలి నేడు నేనేం కొత్తగా నేర్చుకున్నాను? నా పనిలో ఏనైపుణ్యాన్నిమెరుగుపరుచుకున్నాను? నిన్నటి కంటే నేడు ఏ పని బాగా చేశాను? అనే ప్రశ్నలు మనలో ఎదుగుదల పట్ల అవగాహనను పెంచుతాయి. ఈ చిన్న చిన్న ప్రయత్నాలే కాలక్రమేణా గొప్ప మార్పులకు దారి తీస్తాయి. ఒక ఉద్యోగంలో మాస్టరీ సాధించామని అనుకునే సమయానికే, కొత్త మార్పులు వచ్చి మనను మళ్లీ నేర్చుకునే దశలోకి తీసుకెళ్తాయి. ఇదే జీవితం యొక్క సహజ స్వభావం. మార్పులను నిరాకరించే వారు ఒత్తిడికి లోనవుతారు, అసంతృప్తితో జీవిస్తారు. కానీ మార్పులను ఆహ్వానించే వారు మాత్రం ఆనందాన్ని, ఉత్సాహాన్ని, కొత్త అవకాశాలను పొందుతారు. ప్రతి కొత్త సవాలు మనలోని సామర్థ్యాన్ని వెలికి తీసే అవకాశం. కాబట్టి మార్పులనుభయపడకుండా, వాటిని ఒక పాఠంగా స్వీకరించాలి.

మన ఉద్యోగాన్ని ప్రేమతో నేర్చుకునే ఆసక్తితో చేస్తే అది మనకు కేవలం జీతం మాత్రమే కాదు జీవన విలువలను కూడా ఇస్తుంది. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది, మన వ్యక్తిత్వం పరిపక్వమవుతుంది, సమాజంలో మన స్థానం బలపడుతుంది. అప్పుడు మన పని మనకు భారంగా కాకుండా ఆనందాన్ని ఇచ్చే సాధనంగా మారుతుంది. ప్రతికూల పరిస్థితులు కూడా మనకు పాఠాలు నేర్పుతాయి. ప్రతి కష్టంలోనూ ఒక అవకాశం దాగి ఉంటుంది. ఒక వైఫల్యం మనకు నేర్పే పాఠం, విజయంతో నేర్చుకోలేనిది. కాబట్టి ప్రతికూలతలను కూడా ఒక శిక్షణగా భావించి, వాటి ద్వారా ఎదగడానికి ప్రయత్నించాలి. చివరగా ఒక సత్యాన్ని గుర్తుంచుకోవాలి మన పని మన కోసం చేయదు, మనమే దానికి అర్థం ఇస్తాం. మన దృష్టి, మన కృషి, మన అభిరుచి ఇవే మన భవిష్యత్తును నిర్మిస్తాయి. ప్రతి ఉద్యోగాన్ని ఒక అవకాశంగా చూసి, ప్రతి రోజును ఒక పాఠంగా తీసుకుని ముందుకు సాగితే, మన జీవితం నిజమైన విజయాన్ని అందుకుంటుంది.



జె. వి. రంగేశ్వర రెడ్డి, ప్రొఫెసర్

## మూసాపేట్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ జనతా నగర్ లో రూ.6.8 లక్షలతో నిర్మించతలపెట్టిన వాటర్ వర్క్స్ పనులను కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. వేసవిలో నీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఈ పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన 'మిషన్ భగీరథ' ద్వారా ప్రతి గడపకూ స్వచ్ఛమైన తాగునీటిని అందించామన్నారు. అదే స్ఫూర్తితో నియోజకవర్గంలోని ప్రతి బస్తీలో మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మూసాపేట్ డివిజన్ అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణారావు ఎంతో చొరవ చూపుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు జిల్లా గోపాల్, తుకారాం, మల్లేష్, ఆశీర్వాదం, సత్యనారాయణ, రాము, నరేష్, అరుణ్, వినోద్, కృష్ణ, శ్రీశైలం, మంగమ్మ, శ్యామల, హరిత, సంధ్య, శిరీష, శాంత జలమండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం అంశంపై కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ విమర్శలు

**పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై మండిపడ్డ బీఆర్ఎస్ నాయకులు**



**పరిగి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల స్థాయి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు అలాగే పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక స్వతంత్రంగా తయారుచేసినది కాదని, అది కాంగ్రెస్ పార్టీ రూపొందించిన పీసీసీ స్క్రిప్ట్ అని ఆరోపించారు. గత మూడేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలు, మీడియా ప్రచారం, రాజకీయ వ్యాఖ్యలు హైకోర్టు ముందే వెలుగులోకి వచ్చాయని అన్నారు. రైతులకు నీటిని అందించాల్సిన ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును కాపాడటంలో విఫలమైందని, ప్రతీకార రాజకీయాలకు ప్రాధాన్యం ఇచ్చిందని విమర్శించారు. చిన్నపాటి మరమ్మతులతో సరి చేసుకునే ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేసి, మూడు సంవత్సరాలుగా తెలంగాణ రైతాంగాన్ని నష్టపరిచిందని అన్నారు.

ఎటువంటి పక్కా ఆధారాలు లేకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్‌ను రాజకీయ ఆయుధంగా ఉపయోగించుకుందని ఆరోపించారు. చట్టబద్ధమైన విధానాలను పాటించకుండా బీఆర్ఎస్ నేతలను దోషులుగా నిలబెట్టే ప్రయత్నం చేయడం ముఖ్యమంత్రి అహంకారానికి నిదర్శనమని అన్నారు. ఈ వ్యవహారంపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి గట్టి హెచ్చరికగా నిలిచిందని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు భాస్కర్, వార్ల రవి, తాహెర్ అలీ, శశాంక్ రెడ్డి, మీది గడ్డ శ్రీనివాస్, ఆనం ఆంజనేయులు, నరేష్ యాదవ్, సర్పంచ్ హనుమయ్య, మాజీ సర్పంచులు జగన్, శ్రీనివాస్, శంకర్ నాయక్, మాజీ ఎంపిటిసి రవి, సీనియర్ నాయకులు కాలాపూర్ జంగయ్య, ఆకారపు రాజు, సేవియా నాయక్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా రవాణాకు ఆటంకం కలిగించవద్దు

**విధులకు హాజరయ్యే సిబ్బందికి పూర్తి రక్షణ: జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



**పరిగి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :** టీజీఎస్ ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో పరిగి పట్టణంలోని బస్ డిపో తోపాటు బస్ స్టాండ్‌ను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా శుక్రవారం క్షేత్రస్థాయిలో సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆర్టీసీ అధికారులతో చర్చించి, బస్సుల రాకపోకలు అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బందోబస్తులో ఉన్న అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజలకు రవాణా ఇబ్బందులు కలగకుండా చూడటమే ప్రస్తుత ప్రాధాన్యత అని, ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సమ్మె నేపథ్యంలో విధులకు హాజరయ్యే డ్రైవర్లు, కండక్టర్లు అలాగే ఇతర సిబ్బంది ఎటువంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని ఎస్పీ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. "విధులకు హాజరయ్యే ప్రతి ఉద్యోగికి పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయిలో రక్షణ కల్పిస్తామని, ఎవరైనా విధులను అడ్డుకోవాలని చూసినా లేదా ప్రభుత్వ ఆస్తులకు, బస్సులకు నష్టం కలిగించాలని ప్రయత్నించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాము" అని ఆమె స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలిపే హక్కు ఉన్నప్పటికీ, అది సామాన్య ప్రజల జీవనానికి, ప్రయాణాలకు ఇబ్బందిగా మారకూడదని ఎస్పీ అన్నారు. జిల్లాలోని మూడు డిపోలలో ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా ఉందని, స్వచ్ఛందంగా విధులకు రావాలనుకునే సిబ్బందికి తగిన భద్రత కల్పిస్తామని ఆమె తెలిపారు. ప్రయాణికులు కూడా ఎటువంటి ఆందోళన చెందకుండా తమ ప్రయాణాలను కొనసాగించవచ్చని, పోలీస్ యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉంటుందని ఎస్పీ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు, ఆర్టీసీ సిబ్బంది పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిగి డిఎస్పి శ్రీనివాస్, సి.ఐ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిసి అధికారులు అలాగే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్‌లు





**- కలెక్టర్ దీపక్ తివారి ఆదేశాలు**

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి):** జిల్లాలో భూసంబంధిత సేవలను సులభతరం చేయడానికి అమలు చేస్తున్న భూభారతి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ హాలులో అన్ని మండలాల తహసిల్దార్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లా మరియు మండల స్థాయిలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ పెండెన్సీ తగ్గించేందుకు వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భూస్వామ్య మార్పులు, పాస్‌బుక్ అప్‌డేషన్, ఫిర్యాదుల పరిష్కారం వంటి సేవలను సమయపాలనతో అందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి దరఖాస్తును సమీక్షించి నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకోవాలని, సాదా బైనామా, మ్యుటేషన్, ఇతర భూ సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించి మాడ్యుల్ వారీగా నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అర్బన్ ప్రాంతాల్లో జనగణనపై ప్రత్యేక దృష్టి సారించాలని, బీఎల్‌వోలు, ఏఆర్‌వోలు సమన్వయంతో ఇండ్ల గణన, మ్యాప్ తయారీ, పోలింగ్ స్టేషన్ వారీగా సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి కుటుంబ వివరాలను పూర్తిగా నమోదు చేసి కనీసం 80 శాతం పారదర్శకతతో ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా తొలి విడత గణనను పూర్తిచేయాలని స్పష్టం చేశారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ఇసుక రీచ్‌ల వద్ద బాధ్యత గల అధికారులను నియమించాలని, అనుమతిపొందిన రీచ్‌లలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే పర్మిషన్లు ఇవ్వాలని తెలిపారు. పోలీస్ శాఖతో పాటు ఇతర విభాగాల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మీసేవ కేంద్రాలకు వచ్చే దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ప్రజలు, విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఆదాయం, కులం, నివాస ధృవీకరణ సర్టిఫికెట్లు జారీ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి, ఆర్‌డీవోలు అనిత, వాసు చంద్ర, మైనార్టీ వెల్ఫేర్ అధికారి రాజేశ్వరి, అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

# అంగన్వాడి సేవలు మరువలేనివి





- గడిచిన కొన్ని దశాబ్దాలుగా మాతా శిశు మరణాలు తగ్గాయి
- అంగన్వాడి టీచర్ల సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తా
- మొబైల్స్ ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరు ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :** తాండూర్ నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో సేవలు అందిస్తున్న అంగన్వాడీ టీచర్ల కు ప్రభుత్వం ద్వారా విడుదల చేసిన మొబైల్ ఫోన్లను ఐసిడిఎస్ అధికారుల సమక్షంలో అందజేశారు. శుక్రవారం నాడు తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్లను అందజేసిన అనంతరం పలు సూచనలు చేశారు. అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలతో పాటు కనీస మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్న పిల్లల వివరాల నమోదులో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని చెప్పారు. గర్భిణీలు, బాలింతలు, 0 నుంచి 6 ఏండ్ల లోపు పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, ఆరోగ్య సేవలను ఈ స్మార్ట్ ఫోన్ ద్వారా మరింత పారదర్శకంగా, ఎప్పటికప్పుడు నమోదు చేసేందుకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంగన్వాడీ టీచర్లకు సూచించారు.అంగన్వాడీ సిబ్బంది సేవలు గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా అందించడంతోనే మాతా శిశు మరణాలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు. ప్రభుత్వం అందించిన స్మార్ట్‌ఫోన్ల ద్వారా ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో అంగన్వాడి టీచర్లు కీలకపాత్ర పోషించాలని సూచించారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా ముఖ్యమంత్రితో సంప్రదిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ధారసింగ్, ఏఎంసి చైర్మన్లు నర్సింలు, అంజయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మండల తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఐసిడిఎస్ అధికారులు సిడిపిఓ కాంతారావు, ఏసిడిపిఓ.శ్రీలక్ష్మి, సూపర్వైజర్లు నిర్మల,రాణి,సుశీల, యాలాల, పెద్దేముల్, బషీరాబాద్, తాండూర్ మండలాలకు చెందిన సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు, పాల్గొన్నారు.

# బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

**- సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి - మల్లాపూర్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన సర్పంచ్ నరసింహారెడ్డి**





**కొత్తూర్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ లో సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్నదని, నిత్యం పరిసర గ్రామాల నుంచి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తి తీర్చడానికి ఇలాంటి చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రాణి, ఉపసర్పంచ్ స్వరూప,వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కాంగ్రెస్ నాయకుడు పేరి రాజేందర్ రెడ్డి



**యాలాల (ఏప్రిల్ 24) ప్రజా జ్యోతి :** మండల కేంద్రానికి చెందిన అంబురే సురేష్ మృతిచెందిన విషయం తెలుసుకున్న వెంటనే మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పేరి రాజేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి, కష్టకాలంలో అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. పేరి రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ సీహెచ్. శివయ్య,ఏఎంసీ డైరెక్టర్ గొనెగారి శ్రీనివాస్ (చిన్న), గ్రామ కమిటీ అధ్యక్షుడు రాపోల్ నాగయ్య, ఉపాధ్యక్షుడు మోహిజ్, కార్యదర్శి హైమద్‌తో పాటు బషీర్,హన్మంతు,లాలు, కిషన్, మల్లేశం తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఆర్టీసీ కార్మికులు ఆవేశాలకులోనై ఆత్మహత్యలకు పాల్పడొద్దు

సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి) :** తమకు అన్యాయం జరుగుతుందని ఆవేశాలకులోనై ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హితవు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులారా ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావని, పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వము ఆర్టీసీ కార్మికుల యొక్క సమస్యలను, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఆర్టీసీ కార్మికులు ప్రజా సేవలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారికి తగిన గౌరవం, భద్రత, వేతనాలు అందకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇలాంటి దుర్ఘటనలు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్టీసీ కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి. కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీని బలోపేతం చేయడం, కార్మికులకు భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ తరపున నెల్లికంటి సత్యం కోరారు. ఆత్మహత్య చేసుకొని చనిపోయిన ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతి బాధాకరమని అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## రెడ్ల సంక్షేమం కోసం కృషి

**- చంపపేట్‌లో జిట్టా యాదవ్ రెడ్డి భవన్‌లో తెలంగాణ రెడ్డి సంఘం కేంద్ర కార్యాలయం**

**- చైర్మన్ బద్దూరి వెంకటేశ్వర రెడ్డి**



**ఎల్బీనగర్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** తెలంగాణ రెడ్డి సంఘం హడాక్ కమిటీ ఆధ్వర్యంలో రెడ్ల చరిత్రలో మొట్టమొదటిసారిగా రెడ్ల కోసం రెడ్ల సంక్షేమం కోసం శుక్రవారం నాడు హైదరాబాద్ చంపపేట్ లో జిట్టా యాదవ్ రెడ్డి భవన్ లో తెలంగాణ రెడ్డి సంఘం కేంద్ర కార్యాలయం ప్రారంభించడం జరిగింది. హాడ్ హాక్ కమిటీ చైర్మన్ బద్దూరి వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని సంఘాలు ఏకతాటి దిగి రావడం ఒకే సంఘం ఏర్పాటు చేయటం శుభ సూచకం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ పాలకవర్గాన్ని కూడా నియమిస్తారని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెడ్డి బంధువులందరూ మంచి చెడులకు విద్య మరియు వైద్య ఉద్యోగ వివిధ రంగాల్లో నిరుపేద విద్యార్థిని విద్యార్థులు వారికి అవసరాలను కేంద్ర కార్యాలయానికి తెలియజేస్తే ఇక్కడ నుండి వారికి సహాయ సహకారాలు తమ వంతుగా అందజేస్తామని ఈ సందర్భంగా చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రెడ్డి లందరూ ఒకటే రెడ్డి సంగం ఒక్కటే అనే నినాదంతో రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఉన్న జిల్లా మరియు మండల స్థాయి గ్రామస్థాయి సంఘాలను కలుపుకొని ముందుకు వెళ్తామని అన్నారు. పేద రెడ్ల కోసం పేదరెడ్డి విద్యార్థుల కోసం సంఘం సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు కొట్టం మధుసూదన్ రెడ్డి నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్నేపల్లి లింగారెడ్డి, మడప కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్య సలహా దారులు బొక్క భూపాల్ రెడ్డి నావల్గా సత్యనారాయణ రెడ్డి, బొబ్బిలి దామోదర్ రెడ్డి, పిట్ట శ్రీనివాస్ రెడ్డి నల్ల సంజీవ రెడ్డి. కో కన్వీనర్లు గంగుల శ్రీలత రెడ్డి, నూకల పద్మా రెడ్డి, నందికొండ గీతా రెడ్డి, దేవిరెడ్డి విజితా రెడ్డి మరియు సభ్యులు మేక సోమి రెడ్డి, రణధీర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాత జయంతి ప్రభుత్వపరంగా నిర్వహించడం హర్షనీయం

ఆర్యవైశ్య వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం



**ఖానాపూర్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** ఆర్యవైశ్య ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత అమ్మవారి జయంతి ఉత్సవాలను ప్రభుత్వపరంగా ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించ దానికి పూనుకోవడం హర్షణీయమని నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఆర్యవైశ్య వాసవి మహిళా క్లబ్ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు వెడమ బొజ్జుపటేల్ చిత్రపటాలకు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం ఖానాపూర్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మహాజన్ జలంధర్ గుప్తా మహిళా సంఘ అధ్యక్షురాలు గోలి పద్మజ తో పాటు సామలక్ష్మీనారాయణ కటకం శేఖర్ నందకుమార్ రమణ ప్రశాంత్ కటకం స్వరూప తో పాటు పలువురు సభ్యులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా 11వ వార్డు కౌన్సిలర్ నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజుర సత్యమును ఘనంగా శాలువతో ఆలయ కమిటీ సన్మానించింది.

## ఎండ తీవ్రత దృష్ట్యా ఉపాధి కూలీలకు వసతుల కల్పన



**నేరడిగొండ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :** మండలంలోని లఖంపూర్ గ్రామంలో సాగుతున్న ఉపాధి హామీ (ఎంజిఎంఆర్ఇజిఎస్) పనులను శుక్రవారం గ్రామ సర్పంచ్ సేడమకి సుజాత గంగాధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె కూలీలతో మాట్లాడి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, ఉపాధి కూలీలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. పనుల వద్ద కూలీల సౌకర్యార్థం ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, నీడ కోసం షెడ్ నెట్లు మరియు త్రాగునీటి వసతిని కల్పించారు. ఎండ తగలకుండా ఉండేందుకు కూలీలు ఉదయాన్నే పనులకు రావాలని సర్పంచ్ సూచించారు. ఉదయం 6 గంటలకే మొదటి ఫోటో (మొదటి సెషన్) పూర్తి చేసి, పనుల అనంతరం ఉదయం 10 గంటల కల్లా రెండో ఫోటో (సెకండ్ కాప్చర్) తీసుకుని వెళ్లాలని ఆమె స్పష్టం చేశారు. నిర్దేశించిన సమయాల్లో పనులు పూర్తి చేస్తూనే, ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏ.సునీల్ కుమార్, స్థానిక నాయకులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## గర్భిణి,బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించాలి

- బాల్య వివాహాల పట్ల అప్రమత్తం
- అంగనవాడి సెక్టార్ సమావేశంలో సిడిపిఓ శ్రీలత వెల్లడి



**ఖానాపూర్ ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :** అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణి బాలింతలకు పౌష్టికైన ఆహారం అందించాలని అంగన్వాడి పిల్లలకు ప్రీస్కూల్ కార్యక్రమాలు జరిపించాలని ఖానాపూర్ సిడిపిఓ శ్రీలత అన్నారు సుర్జాపూర్ పాత ఎల్లాపూర్ సెక్టర్ పరిధిలోని అంగన్వాడీలకు ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసీపీఎస్ రాజు మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివాహాల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఇవి జరగకుండా ఉండేందుకు అంగన్వాడీలు కృషి చేయాలని ఈ మేరకు వివాహాల పట్ల చర్చించేందుకు గ్రామాల్లోని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేయాల్సిన అవసరం ఉందని తెలిసి తెలియని బాల్యంలో వివాహాలు జరిగితే అనేక సమస్యలు ఉత్పన్నమైతాయన్న విషయాన్ని గ్రామాల్లో తెలియపరచాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లతో పాటు పలువురు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు సానుభూతి... భీంపూర్‌లో సుగుణక్క పరామర్శ

- విషాదంలో భీంపూర్ గ్రామం... కుటుంబాలకు భరోసా ఇచ్చిన సుగుణక్క
- భీంపూర్‌లో పరామర్శ పర్యటన... బాధిత కుటుంబాల పక్కన సుగుణక్క
- మరణాలతో మౌనమైన భీంపూర్... సుగుణక్క సానుభూతి



**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 :** నార్నూర్ మండలం భీంపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో రాథోడ్ శేషారావు, జాదవ్ మనోజ్ బలిరాం మృతి చెందడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క గ్రామాన్ని సందర్శించి మృతుల కుటుంబాలను పరామర్శించారు. ముందుగా రాథోడ్ శేషారావు నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సుగుణక్క, అనంతరం కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే జాదవ్ మనోజ్ బలిరాం నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కష్ట సమయంలో అందరూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యల సమయంలో ముందుండి స్పందించడం తమ బాధ్యత అని పేర్కొన్న ఆమె, బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెళ్లిళ్లలో కట్నానికి చెక్ - గ్రామస్తుల ఐక్యతకు నిదర్శనం

- పెళ్లిలో మార్పు మోగిన శంఖం - కట్నానికి నో చెప్పిన గ్రామం
- కట్నం బదులు కలిసికట్టుగా అండ - వరుడికి గ్రామస్తుల సహాయం
- సంప్రదాయానికి సవాల్ కట్నం రద్దు చేసి ఆదర్శంగా నిలిచిన గ్రామం



**కోమురం భీం జిల్లా ప్రజాజ్యోతి క్రైమ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 :** కేరమేరి మండలంలోని కేస్లాగూడ-ూ గ్రామంలో ఆదర్శప్రాయమైన సంఘటన చోటుచేసుకుంది. పెళ్లిళ్లలో కట్న కానుకల అనే సామాజిక సమస్యను అరికట్టేందుకు గ్రామస్తులంతా ఒకే మాటపై నిలబడి, కట్నాన్ని పూర్తిగా నిషేధిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో నేడు జరగబోయే వివా హాన్ని పురస్కరించుకుని, "కట్నం వద్దు-సహాయం చాలు" అనే సందేశంతో ప్రతి ఇంటి నుంచి స్వచ్ఛందంగా తమకు తోచినంత నగదును సమకూర్చు కున్నారు. ఈ సేకరించిన మొత్తాన్ని కోలాం తెగకు చెందిన నూతన వరుడు గేడం భీమ్ రావ్ కుటుంబానికి అందజేశారు. మొత్తం రూ.13,500 నగదు సహాయం అందిస్తూ, గ్రామస్తులు తమ ఐక్యతను, మానవతను చాటిచెప్పారు. ఈ చర్యతో ఒకవైపు కట్నపు భారాన్ని తగ్గించడమే కాకుండా, మరోవైపు అవసరమైన కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచినట్లు అయ్యింది. గ్రామస్తుల ఈ నిర్ణయం పరిసర గ్రామాలకు కూడా మార్గదర్శకంగా నిలుస్తోంది. ఈ సహాయంతో ఆనందభాష్పాలు పెట్టుకున్న వరుడు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "ఇలాంటి సహకారం మా జీవితంలో మరువలేని సంఘటన" అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సిడాం జగన్నాథ్ రావ్ (మాజీ సర్పంచ్), సిడాం భిలాజీ రావ్, సిడాం తులసిదాస్, ఆత్రం లక్ష్మీన్, సిడాం హన్మంత్ రావ్, కొర్రం వనస్పత్ రావ్, సిడాం భీమ్ రావ్, సిడాం సోంబాయి, ఆడ భూదేవి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తుల ఈ చైతన్యం, కట్నం లేని సమాజ నిర్మాణానికి ఒక మంచి ఆరంభంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# పూర్తి సామర్థ్యంతో సత్తుపల్లి సి.హెచ్.పి నుండి బొగ్గు రవాణాకు తగు ఏర్పాట్లు

- ఇక్కడ నుండి రోజుకు 50 వేల టన్నుల వరకు బొగ్గు రవాణా జరపాలి
- ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాకు నుండి ఈ ఏడాది 60 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి
- నైనీ బొగ్గు రవాణాకు ప్రత్యేక చొరవ చూపించాలి
- సమీక్షా సమావేశంలో సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశం




**మంచిర్యాల, 24, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** ఏడాదికి కోటి టన్నులకు పైగా బొగ్గు రవాణా జరుపుతున్న జేవీఆర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌లో సాంకేతిక సమస్యలను అధిగమించి, ఈ ప్లాంట్ నుండి పూర్తి స్థాయిలో బొగ్గు రవాణా జరిగే విధంగా చూడాలని, సగటున రోజుకు 45 నుంచి 50 వేల టన్నుల బొగ్గు రవాణా చేయాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశించారు. అలాగే ఒడిశాలోని నైనీ బ్లాక్ నుండి ఏడాది 60 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని, బొగ్గు రవాణాలో తలెత్తిన అవరోధాలను అధిగమించా లని, స్థానిక ప్రభుత్వ అధికారులు, ప్రజల సహకారంతో లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ఆయన ఈ రెండు కీలక అంశాలపై శుక్రవారం ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులతో సమీక్షించారు. సత్తుపల్లి ఏరియా నుంచి ప్రతీ రోజు సుమారు 50 వేల టన్నుల బొగ్గు రవాణా చేయాల్సి ఉంటుందని, కోల్ బంకర్లలో ఏర్పడిన సాంకేతిక సమస్యలను పరిష్కరించు కొని ఏరియా నుంచి బొగ్గు రవాణాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని తెలిపారు.సత్తుపల్లి ఏరియాలో గల జేవీఆర్-2 ఓపెన్ కాస్ట్ గని నుంచి ఈ ఆర్థిక సంవత్సరం 11 మిలియన్ టన్నుల బొగ్గును, కిష్టారం ఓపెన్ కాస్ట్ గని నుంచి 24 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని, సగటున రోజుకు సుమారు 45 నుంచి 50 వేల టన్నుల బొగ్గు జేవీఆర్ సి.హెచ్.పి నుంచి వినియోగదారులకు రవాణా జరపాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. కనుక సి.హెచ్.పి ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకు రావడానికి తగు చర్యలను చేపట్టాలని ఛైర్మన్ ఆదేశించారు. ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ సి.హెచ్.పి సంపూర్ణ వినియోగానికి చేపడుతున్న చర్యలను వివరించారు. కాగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాకుకు ఈ ఏడాది 6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించామని, బొగ్గు ఉత్పత్తితో పాటు బొగ్గు రవాణా కూడా సమర్థంగా జరపాలన్నారు. అక్కడ కోల్ కారిడార్ రోడ్డు నిర్మాణం పూర్తవడానికి కొంత సమయం పడుతుంది కాబట్టి, ఈలోపు సమీపంలోని రైల్వే సైడింగులకు రోడ్డు మార్గం ద్వారా బొగ్గును రవాణా చేయాలని సూచించారు. ఈ విషయంలో స్థానిక ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజల సహకారాన్ని తీసుకోవాలని తెలిపారు. నైనీ బొగ్గు బ్లాక్ నుండి సమీపంలోని రైల్వే సైడింగుల వరకు బొగ్గు రవాణా జరపడానికి తీసుకుంటున్న చర్యలను జనరల్ మేనేజర్ బైద్య వివరించారు. అలాగే ఈ గనిలో పనిచేయడానికి కావలసిన అధికారులు, కార్మికులు, సూపర్వైజర్ సిబ్బంది అవసరాన్ని కూడా ఛైర్మన్‌కు నివేదించారు. ఈ సమీక్ష కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్ మరియు కోఆర్డినేషన్) టి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటాం






భాజపా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్

**మంచిర్యాల, 24,ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** తమ హక్కుల సాధన కోసం సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు భాజపా పార్టీ సంపూర్ణ అండగా ఉంటుందని భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోను శుక్రవారం సందర్శించి సమ్మె చేస్తున్న కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఆర్టీసీని ప్రభుత్వ రంగ సంస్థగా కొనసాగించి, ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ఆ వాగ్దానాలను నెరవేర్చక పోవడం బాధాకరమని అన్నారు.ఆర్టీసీ కార్మికుల సమస్యలను పట్టించు కోకుండా చర్చలు జరపకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. శంకర్ గౌడ్ అనే కార్మికుడి మరణానికి సంబంధించి ప్రభుత్వ వైఖరిని ఆయన విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఆర్టీసీ సమ్మెలో కూడా కార్మికుల సమస్యలు పరిష్కరించక పోవడం వల్ల తీవ్ర పరిణామాలు చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు.ప్రస్తుతం కూడా అదే విధమైన పరిస్థితులు నెలకొంటున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, పెండింగ్‌లో ఉన్న రెండు వేతన సవరణలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎనగందుల కృష్ణమూర్తి, వంగపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వైద్య శ్రీధర్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు అమీరీ శెట్టి రాజు, నాయకులు బెల్లంకొండ మురళి, నాంపల్లి శ్రీనివాస్, ఆవిడపు రాజబాబు, నాగుల రాజన్న, కరీం, ఏ శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కూడా
# 50 లక్షల ప్రమాద బీమా కల్పించాలి

సింగరేణి యాజమాన్యానికి విశ్రాంత ఉద్యోగుల విజ్ఞప్తి




**మంచిర్యాల, 24, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కూడా 50 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సింగరేణి యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, సింగరేణిలో 30 నుంచి 35 సంవత్సరాల పాటు తమ రక్తం, చెమటతో సంస్థ అభివృద్ధికి కృషి చేసి దేశానికి అవసరమైన ఇంధన వనరులు అందించామని తెలిపారు.గతంలో సింగరేణి సంస్థ బి.ఐ.ఎఫ్.ఆర్‌కు రిఫర్ అయిన సమయంలో, అప్పటి ఆన్‌రోల్ కార్మికులే నేటి విశ్రాంత ఉద్యోగులని, నష్టాల్లో ఉన్న సంస్థను లాభాల బాటలోకి తీసుకురావడంలో తమ పాత్ర కీలకమని గుర్తు చేశారు. నేడు సింగరేణి వేల కోట్ల లాభాలు ఆర్జించడానికి తమ శ్రమ కూడా కారణ మన్నారు.పదవీ విరమణ అనంతరం చాలీచాలని కోల్ మైన్స్ పెన్షన్‌తో జీవనం సాగిస్తున్నామని, అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు సరైన వైద్య సదుపాయాలు కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల విశ్రాంత ఉద్యోగులకు 50 లక్షల ప్రమాద బీమా, సహజ మరణానికి 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ని కోరారు. ఇప్పటికే అమల్లో ఉన్న బీమా పథకాన్ని ప్రవేశపెట్టినందుకు సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి కి, అలాగే సహకరిస్తున్న ఎస్బీఐ యాజమాన్యానికి విశ్రాంత ఉద్యోగుల సంఘం కృతజ్ఞతలు తెలిపింది. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ పథకం సింగరేణిలో అమలు కావడం అభినంద నీయమన్నారు.అదే విధంగా సింగరేణిలోని ఐదు జాతీయ కార్మిక సంఘాలు, కోల్ బెల్ట్ ప్రాంతంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి జోక్యం చేసుకుని విశ్రాంత ఉద్యోగుల కుటుంబాలకు కూడా ఈ బీమా సౌకర్యం విస్తరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, నాయకులు గూడ రాజిరెడ్డి, ఎం. సత్యనారాయణ, గోపతి లక్ష్మణ్, అడిచర్ల రాజేశం, బాపు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశం ముగింపులో "సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి" అని నినాదాలు చేశారు.

## గ్రామ స్వరాజ్యమే లక్ష్యం

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



**సోనాల. ఏప్రిల్, 24 (ప్రజాజ్యోతి) :** దేశాభివృద్ధికి పట్టుకొమ్మలైన గ్రామాలను బలోపేతం చేసే లక్ష్యంతో ప్రతి ఏటా ఏప్రిల్ 24న నిర్వహించే 'జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం' సోనాల గ్రామ పంచాయతీ పాలకవర్గం ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ కన్న కలలైన 'గ్రామ స్వరాజ్యం' దిశగా అడుగులు వేస్తూ, స్థానిక సంస్థల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా చాటిచెప్పారు. సోనాల సర్పంచ్ బిందుజ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ 1993 ఏప్రిల్ 24న 73వ రాజ్యాంగ సవరణ చట్టం అమలులోకి వచ్చిన రోజును పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం 2010 నుంచి ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తోంది తెలియజేశారు. ఈ చట్టం ద్వారానే పంచాయతీలకు రాజ్యాంగ బద్ధత, అధికారాల వికేంద్రీకరణ లభించాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోనాల పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ. ఉప సర్పంచ్ శ్రీకాంత్ మరియు వార్డు సభ్యులు సంతోష్, అశోక్, పంచాక్షరి, సదానందం చిన్నయ్య, దేవన్నా, మృనాల్ గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉపాధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పీడీ



**నేరడిగొండ, ఏప్రిల్ 24 ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని వాడూర్ గ్రామంలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఈజిఎస్) పనులను ఆదిలాబాద్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పిడి రాథోడ్ రవీందర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్‌లో కూలీలు చేస్తున్న పనులను పరిశీలించి, మస్టర్ రోల్స్ మరియు పని నాణ్యతను తనిఖీ చేశారు. ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో, ఉపాధి కూలీలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పీడీ సూచించారు. అనంతరం కూలీలకు స్వయంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ప్రతి పని ప్రదేశంలో తాగునీరు, నీడ సౌకర్యం మరియు ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శేఖర్, గ్రామ సర్పంచ్ శ్రీకాంత్, ఏపీఓ వసంత్ రావు, పంచాయితీ సెక్రటరీ సద్దాం, నాయకులు చంద్రశేఖర్, టీఏ రజిత, ఎఫ్ ఏ నర్సయ్య మరియు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి గంగానీళ్ళ జాతర

శోభాయాత్రను ప్రారంభించిన ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక





**ఖానాపూర్ ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ప్రతి ఏటా వార్షికోత్సవం ఆలయ కమిటీ ముదిరాజ్ సంగారెడ్డి నిర్వహిస్తాయి ఈ సందర్భంగా శుక్రవారం ప్రారంభమైన పెద్దమ్మతల్లి గంగజిల్లా జాతర శోభాయాత్రను అమ్మవారిని దర్శించుకుని ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక ప్రారంభించారు ఆలయ కమిటీ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు అంకం మౌనిక మహేందర్ లను శాలువాతో సన్మానించారు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆడపడుచులతో మేళతాళాలతో పట్టణంలో ఊరేగింపుగా గంగనిల్ల కోసం గోదావరి తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీతో పాటు వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు

బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్



**బజారత్నూర్ ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :** పేదల సొం తింటి కల సాకారం కావాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా, బజార్‌హత్నూర్ మండల కేంద్రంలోని జాతర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ముఖ్య అతిథిగా బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ శుక్రవారం, స్థానిక సర్పంచ్ మెస్రం మాధవ్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేదవా డికి ఇందిరమ్మ ఇళ్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులను ఆడే గజేందర్ అభినందించారు.కార్యక్రమానికి వచ్చిన కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు మరియు గ్రామ ప్రజలకు లబ్ది దారులు మడావి సుజాత - ప్రవీణ్ కుమార్ దంపతులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొనారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**చింతకాని ఏప్రిల్ 24ప్రజా జ్యోతి ప్రతినిధి** :చింతకాని మండలం బస్వాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క గసిఫార్సు మేరకు వచ్చిన ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన గోపి పంపిణీ చేశారు సుమారు ఒక లక్ష 30 వేల రూపాయల విలువ గల చెక్కులను ముగ్గురు లబ్ధిదారులకు సోమ మణెమ్మ, మార్గం రమాదేవి, కుక్కల శ్రీను తదితరులకు అందించడం జరిగింది పేద మధ్య తరగతి ప్రజల కు ఎంతగానో ఉపయోగపడుతున్న ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులకు సహాయపడుతున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ నాయకులు సహిద్ షాజహాన్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని కృతజ్ఞతలు తెలియజేశారు

### గ్రామాల సమగ్రభివృద్ధే

# ధ్యేయంగా పాలక మండలి పనిచేయాలి

మండల పంచాయతీ అధికారి రవీంద్రప్రసాద్



**కారేపల్లి, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలోని అన్ని గ్రామపంచాయితీ పాలక వర్గాలు ఆయా పంచాయితీల సమగ్రంగా అభివృద్ధి అయ్యేలా ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ, జిల్లాలో ఆదర్శ పంచాయితీలుగా రూపుదిద్దుకునేలా కృషి చేయాలనీ సింగరేణి మండల పంచాయితీ అధికారి మల్లెల రవీంద్రప్రసాద్ అన్నారు, భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ కార్యాలయం లో శుక్రవారం జరిగిన జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడారు మహాత్మా గాంధీ చెప్పినట్లుగా గ్రామాల అభివృద్దే దేశానికి పట్టుగోమ్మాలని అన్నారు, పంచాయతీ ల అభివృద్ధి కొరకు ప్రభుత్వాలు కట్టుబడి నిధులు మంజూరు చేస్తున్నాయని వాటిని దుబారా కాకుండా ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని కోరారు, ఈ కార్యక్రమం లో భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్, పంచాయితీ కార్యదర్శి అనిల్ కుమార్, ఉప సర్పంచ్ భిక్కులాల్ వార్డ్ సభ్యులు గాంధీ, కిషన్, పెద్దలు రాందాస్ నాయక్, రాంచందర్ నాయక్, భీముడు నాయక్, మంగీలాల్ నాయక్, రాంజీ నాయక్, దేవులాల్ నాయక్ పంచాయితీ సిబ్బంది రాందాస్, నంద,గణేష్ రాదా, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

### గేటు కారేపల్లిలో ఘనంగా

# జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు



**కారేపల్లి, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేటుగారేపల్లి గ్రామంలో శుక్రవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూసం ఎల్లయ్య అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ముందుగా గ్రామ అభివృద్ధి పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి గేయంగా, గ్రామంలోని రాజకీయాలకతీతంగా గ్రామ ప్రజల అందరి సమ్మతితో పంచాయతీ పాలక మండలి పనిచేస్తుంది. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా 2026- 27 సంవత్సరాలకు గాను గ్రామ అభివృద్ధి కొరకు ప్రణాళికలను సిద్ధం చేశాము. గ్రామ ప్రజల, అధికారుల సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె. అనుష, ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసరావు, ఆరోగ్య సిబ్బంది మల్లేశ్వరి, ఉమా, అంగన్వాడి టీచర్లు విజయ, లక్ష్మి, వార్డు సభ్యులు మూడు శ్రీనివాసరావు, భూక్య రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాయిని తిరుపతయ్య,చెరుకూరి వెంకటేశ్వర్లు, సపావట్ అపయ్య, హనుమకొండ నాగేశ్వరరావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### మల్లు నందినిను మర్యాదపూర్వకంగా

# కలిసిన చింతకాని కాంగ్రెస్ నాయకులు

- మల్లు నందిని గారిని బండి వీరయ్య - ఉమ దంపతుల కుమార్తె వివాహానికి ఆహ్వానిచారు



**చింతకాని ఏప్రిల్ 24ప్రజా జ్యోతి ప్రతినిధి** :మధిర క్యాంప్ ఆఫీసులో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని మర్యాదపూర్వకముగా కలిసి బండి వీరయ్య ఉమా దంపతుల కుమార్తె కళ్యాణ మహోత్సవమునకు 01-05-2026 న జరగబోయే. కళ్యాణమునకు హాజరు కావలసినదిగా ఆహ్వానించుటకు బండి వీరయ్య దంపతులు మరియు చింతకాని మండల అధ్యక్షులు మరియు నామవరం మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కొప్పుల గోవిందరావు మండల నాయకులు కన్నెబోయిన గోపి ఓర్సు వీరభద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ దస్తగిరి కోలా శ్రీనివాసరావు తదితరులు సాదరంగా కళ్యాణ మహోత్సవమునకు హాజరు కావలసినదిగా శుభలేఖను అందించి ఆహ్వానించడం జరిగినది నూతన వధూవరులైన సుష్మ. ముక్తి ముఖేష్ లకు తన చల్లని దీవెనలు అందించాలని కోరడం జరిగినది.

# ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి

- ఇది ఆత్మహత్య కాదు,ప్రభుత్వ హత్య
- బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం
- కుటుంబానికి 50లక్షలు ఏక్స్ గ్రేషియా ఇవ్వాలి అని
- చింతకాని బీజేపీ మండల అధ్యక్షులు కొండా గోపి డిమాండ్



**చింతకాని ఏప్రిల్ 24ప్రజా జ్యోతి ప్రతినిధి :** తెలంగాణలో కార్మికుల ప్రాణాలు ఇలా చవకబారిపోయాయా ఇందుకోసమేనా పోరాడి తెలంగాణ సాధించుకుంది. ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఒక అమాయక ప్రాణం బలైంది. నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్, ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. 80% కాలిన గాయాలతో ఎంజీఎంలో చికిత్స పొందుతూ, తరువాత హైదరాబాద్ నిమ్స్‌కు తరలించగా, చివరకు ప్రాణాలు కోల్పోయాడు తక్షణమే శంకర్ గౌడ్ కుటుంబానికి 50 లక్షలు ఏక్స్ గ్రేషియా ప్రకటించి, వెంటనే ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని చింతకాని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కొండా గోపి డిమాండ్ చేయడం జరిగింది.

### క్రమశిక్షణే ఆయుధంగా కర్తవ్య పాలనలో నిబద్ధత

# చూపుతున్న ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజా రక్షణే ధ్యేయంగా, ట్రాఫిక్ నిబంధనల అమలులో రాజీలేని ధోరణిని ప్రదర్శిస్తూ ఖమ్మం ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ తనదైన ముద్ర వేస్తున్నారు. పై అధికారుల ఆదేశాలను అక్షరాలా పాటిస్తూ, పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తూ, తన వృత్తిని దైవంగా భావించే సత్యనారాయణ పనితీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. తారతమ్యాలు లేని బాధ్యత: "వృత్తిలో అందరూ సమానమే" అన్నది ఆయన నమ్మకం. చట్టం ముందు ఎవరూ అతీతులు కారని,ఎటువంటి తారతమ్యాలు, పక్షపాత ధోరణి లేకుండా అందరిపై సమానంగా నిబంధనలను అమలు చేయడమే తన కర్తవ్యమని ఆయన స్పష్టం చేస్తున్నారు. ఆయన పనితీరులో ఉన్న ఈ నిష్పాక్షికత పట్ల పౌరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ఉల్లంఘునులకు రోడ్డుపై నిబంధనలను ఉల్లంఘించే వ్యక్తులకు, ముఖ్యంగా ట్రాఫిక్ నియమాలను ధిక్కరించే వ్యక్తులకి ఆయన పేరు చెబితేనే ఒక విధమైన క్రమశిక్షణ కలుగుతోంది. ముఖ్యంగా ప్రజలకు ప్రాణాపాయం కలిగించే అంశాల పట్ల ఆయన కఠినంగా వ్యవహరిస్తున్నారు. తాగి వాహనాలు నడపవద్దు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, అటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరిస్తున్నారు. రాంగ్ రూట్ ప్రయాణం:ప్రమాదాలకు ప్రధాన కారణమైన 'రాంగ్ రూట్'లో వాహనాలు నడపడాన్ని ఆయన తీవ్రంగా పరిగణిస్తున్నారు. ప్రజా అంతరాయం: రోడ్లపై వాహనాలను ఇష్టానుసారంగా పార్క్ చేయడం వల్ల సామాన్య ప్రజలకు,పాదచారులకు కలిగే ఇబ్బందులను నివారించేందుకు ఆయన ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఉద్యోగమే నా మొదటి ప్రాధాన్యత. ప్రజలు బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించి, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ అధికారులకు సహకరించాలి. అందరం కలిసి ట్రాఫిక్ రహిత,ప్రమాద రహిత సమాజాన్ని నిర్మిద్దాం" అని సీఐ సత్యనారాయణ పిలుపునిచ్చారు. వృత్తి పట్ల అంకితభావం, సమయపాలన, నిబద్ధత కలిగిన సీఐ బెల్లం సత్యనారాయణ వంటి అధికారులు ఉండటం ఖమ్మం పట్టణ ప్రజలకు భరోసానిస్తోంది.

# విపక్షాల ఐక్యతతో వేడెక్కిన ఆర్టీసీ సమ్మె

- కొత్తగూడెంలో ఆర్టీసీ సమ్మె ఉధృతం - శంకర్ గౌడ్‌కు నివాళులతో కార్మికుల ఆందోళన
- డిమాండ్లపై రాజీ లేదు.. పోరాటం కొనసాగిస్తామన్న కార్మికులు - బస్టాండ్ వద్ద భారీ ధర్నా.. కార్మికులకు విపక్షాల అండ














**కొత్తగూడెం, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి)** కొత్తగూడెంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె ఉధృతంగా కొనసాగింది. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన ఈ సమ్మెపై మూడోవ రోజుకు చేరుకున్నప్పటికి ప్రభుత్వం స్పందించకపోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కార్మిక సంఘాల పిలుపుతో బస్టాండ్ వద్ద నిర్వహించిన ధర్నాకు జేఏసీ నేతలు, విపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు పెద్దఎత్తున హాజరై మద్దతు తెలిపారు. బస్టాండ్ ప్రాంగణం నినాదాలతో మార్మోగింది. డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం చర్చలకు రావాలి అంటూ ఆందోళనకారులు గళమెత్తారు. సమ్మె ప్రభావంతో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమవడంతో ప్రజా రవాణా సేవలు దెబ్బతిన్నాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. ప్రజా సంఘాల మద్దతుతో కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ లో ఆర్టీసీ కార్మికుల సమ్మె మరింత వేడెక్కింది. ఈ సందర్భంగా ప్రాణాత్యాగం చేసిన ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్‌కు నివాళులు అర్పించారు. ఆయన త్యాగం మరువలేనిదని పేర్కొంటూ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల ప్రధాన డిమాండ్లలో వేతన సవరణలు, ఉద్యోగ భద్రత, పెండింగ్ సమస్యల పరిష్కారం ఉన్నాయని ప్రభుత్వం వెంటనే చర్చలు ప్రారంభించి సమస్యలను పరిష్కరించాలని సంఘాలు డిమాండ్ చేసాయి. స్పందన లేకపోతే ఆందోళనను మరింత విస్తరించనున్నట్లు జే.ఏ.సి నేతలు హెచ్చరించారు.

**ఆత్మహత్యలొద్దు.. తెగించి పోరాడుదాం : ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆర్టీసీ కార్మికులతో తగవు పెట్టుకుంటే పాలకులకు పతనం తప్పదని హెచ్చరించారు. యూనియన్లంటే పాలకులకు ఎందుకు భయం అని ప్రశ్నించారు. ప్రజారవాణాను ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. చట్టబద్ధంగా చేపట్టిన సమ్మెపై నిర్బంధాలు విధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మొండివైఖరితో ప్రభుత్వం ఎమర్జెన్సీ పరిస్థితులను తలపించేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో కార్మికులను ఉద్దేశించి ఆత్మహత్యలొద్దు... తెగించి పోరాడాలి అంటూ పిలుపునిచ్చారు. డిమాండ్లు నెరవేరే వరకు ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. శంకర్ గౌడ్ మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలని కూడా డిమాండ్ చేశారు.

**ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి: మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు**

ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు వనమా వెంకటేశ్వరావు ఆర్టీసీ కార్మికుల సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటించారు. కార్మికులు న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్మికుల పట్ల కఠిన వైఖరి అవలంబించడం సరైంది కాదని, చర్చల ద్వారా పరిష్కారం కనుగొనాలని సూచించారు. ప్రజలకు అవసరమైన ఆర్టీసీ సేవలు నిలిచిపోకుండా ఉండాలంటే కార్మికుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాల్సిందేనని హెచ్చరించారు. ప్రభుత్వం ఆలస్యం చేస్తే ప్రజల్లో ఆగ్రహం మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**డిమాండ్లు తీర్చే వరకు పోరాటం ఆగదు.. సీపీఎం స్పష్టం: పోతినేని సుదర్శన్ రావు**

ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ బస్టాండ్ వద్ద నిర్వహించిన భారీ ధర్నాలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పాల్గొని మాట్లాడారు. కార్మికులు న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్మికులపై ఒత్తిడి తీసుకురావడం, నిర్బంధాలు విధించడం సరైన పద్ధతి కాదని చర్చల ద్వారా సమస్యను పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు అవసరమైన ఆర్టీసీ సేవలు నిలిచిపోకుండా ఉండాలంటే కార్మికుల సమస్యలను త్వరగా పరిష్కరించాల్సిందేనని పేర్కొన్నారు. కార్మికుల పోరాటానికి సీపీఎం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

**శంకర్ గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలి : యెర్రా కామేష్**

ఆర్టీసీ కార్మికుల సమ్మెలో పాల్గొన్న జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ కార్మికులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సమ్మెకు దారితీసిన పరిస్థితులపై ప్రభుత్వం బాధ్యత వహించాల్సిందేనని అన్నారు. అలాగే ప్రాణాత్యాగం చేసిన శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఆత్మగౌరవాన్ని కాపాడేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ఎస్.డి. నజీర్, కన్వీనర్ బి.ఎన్. రావు, కో-కన్వీనర్ ఎన్. అనిల్, పి.వి. ప్రసాద్, జేఏసీ నాయకులు సామ్యూల్, ఆర్.ఎన్. సింగ్, నూర్‌జహాన్, పర్వీన్, సరస్వతి, రేణుక, సంధ్య, ఎస్కే జి.ఎస్. పాషా, ఖాజా మొహినుద్దీన్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, కరిష రత్నకుమారి, మేదిని లక్ష్మి, షాహీన్, కైసర్, షమీమ్, వీణ, లత, శారద, మల్లిక, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్, బి.ఆర్.ఎస్ నాయకులు కాపు సీతాలక్ష్మి, కొట్టి వెంకటేశ్వర్లు, సిపిఐఎంఎల్ఊ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం సంయుక్త జిల్లా కమిటీ కార్యదర్శి కందగట్ల సురేందర్, తాంద్ర వెంకటేశ్వర రావు, హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి సంతోష్ తదితర కార్మిక సంఘాల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భవిష్యత్ రాజకీయాలు వేదిక కానున్న ప్లీనరీ

- ఆశాస్త్రీయమైన డీలిమిటేషన్ కేంద్రం కుట్ర
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి - టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి:** హైద్రాబాద్ లో మే 12 న జరగనున్న తెలంగాణ జన సమితి ప్లీనరీ భవిష్యత్ రాజకీయాలకు వేదిక కానున్నదని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...టీజేఎస్ 4 వ ప్లీనరీ హైద్రాబాద్ లో మే 12 న జరుగుతుందని తెలిపారు. ఈ ప్లీనరీ ను జయప్రదం చేయాలని కోరుతూ...గ్రామాలలో విస్తృతంగా ప్రచారం . చేయాలని సూచించారు. ఉద్యమ ఆకాంక్షలను సాధించేందుకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామిక తెలంగాణ ను నిర్మించేందుకు ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు.' కేంద్రం రాష్ట్రాల ప్రాభాల్యం ను తగ్గించేందుకు ఆ శాస్త్రీయైమన డీలిమిటేషన్ ను ముందుకు తీసుకొచ్చిందని అన్నారు. కేంద్రం కుట్రల ను తిప్పికొట్టేందుకు సిద్ధం కావాలని సూచించారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేసేందుకు కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, మండడి వెంకటేశ్వరరావు, తీగ రాములు, పి.ధనమూర్తి, మల్సూర్, ఆంజనేయులు, యాకయ్య, వెంకటేశ్వర్లు, కర్లపూడి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఖమ్మం ధర్నాచౌక్

# వద్ద బిఆర్ఎస్ నాయకుల ధర్నా



**చింతకాని ఏప్రిల్ 24ప్రజా జ్యోతి ప్రతినిధి** :ఖమ్మం లో మొక్కజొన్నల కొనుగోలు 26.50క్వింటాళ్ల పరిమితిని వెత్తివేసి 50క్వింటాళ్ల వరకు కొనుగోళ్లు చేయాలని, కాళ్ళల్లో కాటవేసిన వెంటనే సరకును గోడౌన్ తరలించాలని, వారంలో రైతు అకౌంట్లలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్ లో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో చింతకాని బిఆర్ ఎస్ రైతు సంఘం నాయకులు మంకెన రమేష్, వంకాయలపాటి సత్యనారాయణ, లచ్చయ్య, కొల్లి బాబు, నెల్లూరి రమేష్, అంబటి వెంకటేశ్వర్లు (వెంకటి), తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి సమాచారం నమోదు మన అందరి ప్రథమ కర్తవ్యం..

### జనగణనలో ప్రజలంతా భాగస్వాములు కావాలి..

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 24( ప్రజాజ్యోతి ) మన జనాభా గణన – మన అభివృద్ధి" అనే నినాదంతో జనాభా గణన 2027కు సంబంధించి ఏర్పాటు చేసిన అవగాహన ఫ్లెక్సీలను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, జనాభా గణన దేశంలో అతిపెద్ద ప్రజల




భాగస్వామ్య కార్యక్రమమని పేర్కొన్నారు. ప్రతి ఇంటి సమాచారం నమోదు చేసుకోవడం అందరి ప్రథమ కర్తవ్యం అని స్పష్టం చేశారు. ప్రజలంతా పెద్ద ఎత్తున ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. జనాభా గణన తొలి దశ మే 11 నుంచి జూన్ 9 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ దశలో ఎన్యూమరేటర్లు ఇండ్ల జాబితా, గణన చేపడతారని వివరించారు. దీనికి ముందు ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ప్రజలు స్వీయ గణన చేయాలని సూచించారు. దీనికోసం (se.census.gov.in) వెబ్‌సైట్‌ను సందర్శించి స్వీయ గణన ఐడి పొందాలని తెలిపారు. అనంతరం ఇంటికి వచ్చే ఎన్యూమ రేటర్లకు ఆ ఐడిని తెలియజేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలు, సందర్శకులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనాభా గణన విజయవంతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి రాం దత్తా రెడ్డి, జిల్లా సెన్సస్ అధికారి తిరుపతి పాల్గొన్నారు.

## 28న హిందూ ధర్మ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

### డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్

పరకాల, ఏప్రిల్ 24, (ప్రజా జ్యోతి): ఈనెల 28న పరకాల పట్టణంలోని గొడ్ల అంగడి ప్రాంతంలో నిర్వహించనున్న హిందూ ధర్మ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి



భారీ సంఖ్యలో హిందువులు తరలి రావాలని కోరారు.శుక్రవారం పట్టణంలోని పద్మశాలి భవనంలో కమిటీ అధ్యక్షుడు కొలుగూరి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గౌరవ అధ్యక్షుడు డాక్టర్ నాగ బండి విద్యాసాగర్, ప్రముఖ వైద్యుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సమాజాన్ని చైతన్యపరిచి ఒక తాటిపైకి తీసుకురావడమే సమ్మేళన లక్ష్యమని తెలిపారు. దేశ సమైక్యతకు హిందువుల ఐక్యత కీలకమని, రాబోయే తరాలకు సంస్కృతి, సంప్రదాయాలను అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కుటుంబ వ్యవస్థ బలోపేతానికి హిందూ గ్రంథాలను చదవాలని సూచించారు. విదేశీ సంస్కృతి ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో మన సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే ఇతర మతాలను గౌరవిస్తూ మన మతాన్ని మరింత పటిష్టం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పరకాల పట్టణంలో జరుగుతున్న హిందూ ధర్మ సమ్మేళనానికి ప్రతి ఒక్క హిందువు తమ కుటుంబ సభ్యులతో పాటు మన పక్కనున్న బంధువులను కూడా తీసుకొచ్చి సమ్మేళనాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ ప్రధాన కార్యదర్శి సాంబశివుడు, ఉపాధ్యక్షుడు పాపిరెడ్డి, కోశాధికారి సీపీ యుగేంద్ర చారి, కౌన్సిలర్ కుక్కల విజయ్ కుమార్ ,గాజుల నిరంజన్, ఆకుల శ్రీధర్, అడగాని జనార్ధన్ రావు, మడికొండ సంపత్, పల్నాటి సతీష్ , బోయిన విజయ్, పావుశెట్టి అనిల్ కుమార్,సుమలత,కవిత తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌గౌడ్ మృతి అత్యంత బాధాకరం

హైదరాబాద్,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతి అత్యంత బాధాకరమని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ శవ రాజకీయాలు చేస్తున్నారని దయాకర్ మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. శంకర్ మృతిని కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయం చేస్తున్న తీరు హేయం, సిగ్గుచేటు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వైపు బీఆర్ఎస్ నాయకులు కార్మికులను రెచ్చగొడుతుంటే.. మరోవైపు బీజేపీ నాయకులు శవరాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. నర్సంపేటలో ఉద్రిక్తతలకు కారణం బండి సంజయ్ అని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి అన్న విషయాన్ని మర్చిపోయి బండి సంజయ్ కార్మికులను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గతంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలా స్పందించిందో అందరికీ తెలుసన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా శంకర్ గౌడ్ కుటుంబాన్ని కలిసి ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు. శంకర్ గౌడ్ కుటుంబం పట్ల ప్రభుత్వం సానుభూతితో ఉందన్నారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరుపుతోందని, చనిపోయిన ఆర్టీసీ కార్మికుడి కుటుంబానికి అండగా ఉంటామని సర్కార్ ప్రకటించిందన్నారు.

## ఆమ్‌ఆద్మీ పార్టీకి భారీ షాక్



మూడవపేజీ తరువాయి..

అశోక్ కుమార్ మిట్టల్, సందీప్ పాఠక్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తాము ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామా చేసి, బీజేపీలో చేరబోతున్నట్లు వెల్లడించారు. రాజ్యసభలో మూడింట రెండొంతుల ఆప్ సభ్యులు కలిసి బీజేపీలో చేరబోతున్నట్లు ప్రకటించారు. అంటే రాజ్యాంగం ప్రకారం ఈ ముగ్గురూ కలిసి ఆమ్ ఆద్మీ పార్టీని బీజేపీలో విలీనం చేస్తారు. ఇలా ఒక సభలో ఒక పార్టీకి చెందిన మూడింట రెండు వంతుల మంది సభ్యులు.. అధికార లేదా వేరే ఏ పార్టీలోనైనా చేరవచ్చు. ఇలా చేరితే, పార్టీ ఫిరాయింపుల చట్టం వర్తించదు. దీంతో ఈ ముగ్గురి రాజ్యసభ సభ్యత్వానికి ఢోకా లేకపోవచ్చు. ఇక, రాఘవ్ చద్దా, అశోక్, సందీప్.. ముగ్గురూ 2022 నుంచి ఆప్ తరఫున రాజ్యసభలో సభ్యులుగా కొనసాగుతున్నారు. తాజా మీడియా సమావేశంలో రాఘవ్ చద్దా మాట్లాడుతూ 'ఆమ్ ఆద్మీ పార్టీ కోసం 15 ఏళ్లపాటు చెమట, రక్తం చిందించాను. ఇప్పుడు ఆ పార్టీ తన సిద్ధాంతాలు, విలువలు, నైతిక అంశాల నుంచి పూర్తిగా పక్కకు తప్పుకొంది. ఆమ్ ఆద్మీ పార్టీ తన స్వార్థ ప్రయోజనాల కోసం తప్ప దేశం కోసం, జాతి ప్రయోజనాల కోసం పని చేయడం లేదు. ఇది చాలా మంది ఎప్పటినుంచో చెబుతున్నారు. ఇప్పుడు నేను కూడా అదే అనుకుంటున్నా. నేను సరైన పార్టీలో లేనని భావిస్తున్నా. సరైన వ్యక్తిని.. తప్పుడు పార్టీలో ఉన్నా. అందుకే ఈ రోజే ఆమ్ ఆద్మీ పార్టీకి దూరంగా ఉంటున్నా. ప్రజల కోసం వెళ్తున్నా' అంటూ ప్రకటించారు. తమతోపాటు స్వాతి మాలివాల్, హర్భజన్ సింగ్, రాజిందర్ గుప్తా, విక్రమ్‌జిత్ సింగ్ సహ్నీ కూడా త్వరలో ఆప్‌ను వీడి బీజేపీలో చేరుతారు అంటూ రాఘవ్ వెల్లడించారు. అలాగే, తాను మోదీ, అమిత్ షా నాయకత్వంలో పని చేయబోతున్నట్లు వెల్లడించారు. తాజా సమాచారం ప్రకారం.. రాఘవ్ చద్దాకు కేంద్ర కేబినెట్‌లో మంత్రిగా చోటు దక్కే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

## పారిశ్రామికవేత్తల ఆమోదంతోనే హిల్ట్ పాలసీ



మూడవపేజీ తరువాయి..

పాలసీపై సమీక్ష సమావేశంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ ప్రతినిధులు సైతం పాల్గొని వారి అభిప్రాయాలు తెలిపారు. ఎయిర్ పొల్యూషన్ ఇండెక్స్ గణనీయంగా పెరిగిపోతున్న తరుణంలో కాలుష్యకారక పరిశ్రమలు అన్నిటిని ఓఆర్ఆర్ అవతలికి తరలించాలని కంపల్సరీ చేస్తే అందరూ వెళ్ళిపోతారని కొందరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ల ప్రతినిధులు స్వయంగా చెప్పినప్పటికీ, మేం అందరి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం వివరించారు. అన్ డెవలప్డ్ ల్యాండ్ పాలసీ కింద భూములను అభివృద్ధి చేసే కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ఇండస్ట్రియల్ పార్కుల ప్రతినిధులు కలిసి అభివృద్ధి చేసుకునే ఆలోచన చేయాలి అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తే మంచిదని, చైనా తరహాలో ప్రత్యేకంగా పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయాలని ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రతినిధులు సూచించారు ఈ సూచనలను స్వాగతిస్తున్నాం, పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఎవరిని ఇబ్బంది పెట్టాలన్న ఆలోచన తమకు లేదని నగరాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడమే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ క్యాబినెట్ లక్ష్యం అన్నారు. ఓ.ఆర్.ఆర్ లోపల ఉన్న అన్ని ఇండస్ట్రియల్ అసోసియేషన్ తో కూర్చొని చర్చించి పాలసీ అమలును వేగవంతం చేసుకుందాం అని డిప్యూటీ సీఎం సూచించారు. పాలసీ గై÷-లడైన్స్ రూపొందించే ముందు ఇండస్ట్రియల్ ఎస్టేట్ల ప్రతినిధుల ఆలోచనలకు చోటు కల్పించే ప్రయత్నం చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమలు బాగా నడవాలి, కాలుష్యం ఉండకూడదని, పాలసీలో రాష్ట్ర ప్రభుత్వం చాలా ఓపెన్ గా ఉందని కమిటీ సభ్యుడు మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కొత్త ఇండస్ట్రియల్ పాలసీలో కార్మికుల కోసం డార్మెటరీలు తప్పనిసరి చేశామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. హిల్ట్ పాలసీని స్వాగతిస్తున్నామని చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షుడు డి శ్రీనివాస్ రెడ్డి సమావేశంలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం మేము ఉంటున్న భూములను 30 సంవత్సరాల క్రితమే ఆనాటి ప్రభుత్వం నుంచి కొనుగోలు చేశామని వివరించినట్టు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

మూడవపేజీ తరువాయి..

మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధాన్యం ఉత్పత్తి రికార్డు స్థాయిలో పెరిగినందున అదే స్థాయిలో ముందెన్నడూ లేని రీతిలో ఈ రబీ సీజన్ లో 90 లక్షల మెట్రిక్ లక్షల మెట్రిక్ టన్నులు నిలువ ఉంచేందుకు వీలుగా గోదాములు గుర్తించామని,మరో 20 లక్షల బాయిల్డ్ రైస్ ను నిలువ ఉంచేందుకు గాను జిల్లాల వారీగా కేటాయింపులు జరిపినట్లు ఆయన తెలిపారు.అంతే గాకుండా ధాన్యం కొనుగోలుకు గాను కొనుగోలు కేంద్రాలలో 16 కోట్ల గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తేమను త్వరితగతిన కొలిచేందుకు వీలుగా ప్యాడి క్లినర్లు,డ్రైయర్లు ఏర్పాటు చేయడంతో పాటు ఎక్కడ కుడా




టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందన్నారు.ధాన్యం కొనుగోలుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా 8,500 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఇప్పటికే 5,000 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. 20 జిల్లాల్లో ఇప్పటికే ధాన్యం కొనుగోలు పక్రియ ప్రారంభం అయ్యిందని,సాగు ఆలస్యం అయినందున మరో 13 జిల్లాలో కొనుగోలు పక్రియ ఇంకా మొదలు పెట్టలేదన్నారు. క్షేత్రస్థాయి నుండి వస్తున్న సమాచారం ప్రకారం రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానుందున అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరిపి అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఇప్పటి వరకు నాలుగు లక్షల 89 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ ఉంచేందుకు గాను 12 ఆలస్యం జరగకుండా చూసేందుకు గాను సరిపడా హమాలిలను నియమించాలన్నారు. తూకం పక్రియలో ఎటువంటి పొరపాట్లు దొర్ల కుండా చూసుకోవడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆయా ప్రాంతంలో ఉన్న మిల్లులకు తరలించేందుకు రవాణా ఏర్పాట్లను మరింత బలోపేతం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అదే సమయంలో పొరుగు రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యాం తరలి రాకుండా ఉండేలా అంతర్ రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద నిఘాను తీవ్రతరం చేస్తున్నామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి అయ్యో మొత్తాలను రైతులకు ఎప్పటికప్పుడు చెల్లింపులు జరిగేలా పౌర సరఫరాలశాఖా మార్కెటింగ్ శాఖలతో పాటు జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు.

## తెలంగాణలో మరో కొత్త పార్టీ



కవిత పార్టీకి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్ అద్వయ కన్వెన్షన్ సెంటర్ వేదికగా బహిరంగ సభలో కవిత తన పార్టీ పేరును ప్రకటించబోతున్నారు. ఈ సభకు సుమారు 30 వేల మంది జన సమీకరణ చేస్తున్నట్లు జాగృతి శ్రేణులు తెలిపారు .మేడ్చల్ సభలోనే కవిత పార్టీ పేరు జెండా, ఎజెండాను ప్రకటించనున్నారు. కవిత పార్టీ పేరు 'తెలంగాణ ప్రజా జాగృతి', 'తెలంగాణ ప్రజా వికాస సమితి' అంటూ జోరుగా ప్రాచారం సాగుతోంది. ఈమేరకు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు. గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులతో కవిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. తెలంగాణ జాగృతి పేరుతోనే ఇప్పటికే చేరికలు ప్రారంభమయ్యాయి. బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబురావు, పలువురు కార్యకర్తలు కవిత సమక్షంలో పార్టీలో చేరారు. జాగృతి జనం బాట కార్యక్రమంతో పార్టీకి సంబంధించిన గ్రౌండ్ వర్క్‌ను ఆమె పూర్తి చేశారు. అటు అధికార పార్టీ కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ పార్టీ నీ ,మరోవైపు బిజెపిని టార్గెట్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు కవిత. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు కవిత. కవిత పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు నాంది పలకనున్నారు. ఇంటిపార్టీతో బంధం తెంచుకున్న ఆమె తెలంగాణ రాజకీయాల్లో కొత్త జెండా పాతబోతున్నారు. తనకున్న పరిచయాలు, వాక్చాతుర్యంతో ఆమె ముందుకు నడవాలని చూస్తున్నారు. ప్రధానంగా మహిళలను, ఎస్సీ, బిసి వర్గాలను అక్కున చేర్చుకోవడం ద్వారా పార్టీని బలోపేతం చేసేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది.

## సదాశివపేటలో ఘోరం..

### భార్యను హతమార్చి భర్త ఆత్మహత్య !

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో ఓ వ్యక్తి తన భార్యను దారుణంగా హత్య చేసి, ఆపై తానూ ప్రాణాలు తీసుకున్నాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.సదాశివపేట పట్టణంలోని 7వ వార్డులో ఈ దారుణ ఘటన వెలుగుచూసింది. స్థానికులు





తెలిపిన వివరాల ప్రకారం.. భార్యపై అనుమానంతో భర్త ఆమెతో గొడవకు దిగాడు. ఈ క్రమంలో ఆగ్రహంతో ఊగిపోయిన అతను, ఇంట్లోని రోకలి బండతో భార్య రాణి (40) తలపై బలంగా బాదాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. భార్య మరణించిందని నిర్ధారించుకున్న భర్త (43), తర్వాత కొద్దిసేపటికే తీవ్ర మనోవేదనతో ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలంలో క్లూస్ టీమ్ ఆధారాలు సేకరిస్తోంది. ప్రాథమికంగా అనుమానమే ఈ హత్యకు కారణమని భావిస్తున్నప్పటికీ, దీని వెనుక మరేవైనా ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఒక్క నిమిషం ఆవేశం రెండు నిండు ప్రాణాలను బలిగొనడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న సదాశివపేట పోలీసులు విచారణ జరుపుతున్నారు

## మణిపూర్‌లో మళ్లీ ఘర్షణలు

మూడవపేజీ తరువాయి..

తెగకు చెందిన వారు. ద కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ముల్లామ్, షోంగ్ఫల్ గ్రామాల్లో కుకీ తెగవారు ఉంటారు. వీరి ఇండ్లపై శుక్రవారం తెల్లవారుఝామున ఆయుధాలు కలిగిన నాగా తెగవారు దాడి చేశారు. ఈ దాడిలో కుకీ తెగకు చెందిన ఇద్దరు మరణించారు. పలువురు మహిళలు, పిల్లలు గాయపడ్డారు. వీరంతా నిద్రలో ఉండగా ఈ దాడి జరిగినట్లు చెబుతున్నారు. ఈ ఘటనలో కొన్ని ఇండ్లను కూడా దుండగులు తగులబెట్టారు. ఈ దాడుల్ని ఎదుర్కొనే క్రమంలో, తమ ప్రాణాల్ని రక్షించుకునేందుకు గ్రామస్తులు ఎదురుదాడికి దిగారు. ఈ దాడిలో నాగా తెగకు చెందిన ఒక వ్యక్తి మరణించాడు. అయితే, కుకీ తెగలవారు చేసిన ఈ ఆరోపణల్ని నాగా తెగ సెంట్రల్ కమాండ్ గార్డ్స్ ఖండించారు. తమ తెగకు చెందిన దళాలు గస్తీ విధులు నిర్వర్తిస్తుండగా.. కుకీ తెగకు చెందిన వారు దాడి చేస్తున్నట్లు తమకు సమాచారం అందిందని చెప్పారు.అక్కడకు వెళ్లిన తర్వాత కుకీ తెగవారు కాల్పులు జరపడంతో ఒక నాగా తెగ వాలంటీర్ మరణించాడని, మరో నలుగురికి గాయాలయ్యాయని చెప్పారు. దీంతో తాము కూడా ఎదురుకాల్పులు జరిపామన్నారు. ఈ ఘర్షణల నేపథ్యంలో భద్రతా బలగాలు పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. ఇక రెండు తెగల మధ్య చాలా కాలంగా ఘర్షణలు జరుగుతున్నాయి.



## కేదార్‌నాథ్‌కు భారీగా తరలివస్తున్న భక్తులు

మూడవపేజీ తరువాయి..

మరో వైపు స్వామి వారి దర్శనం కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. ఈ సందర్భంగా భక్తులు నిబంధనలు అతిక్రమిస్తూ.. ఒక క్యూ లైన్ నుంచి మరో క్యూ లైన్‌లోకి చొరబడుతున్నారు. దాంతో వారి మధ్య ఘర్షణ, వాగ్వివాదం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీనిపై నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967